# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 21, అక్టోబర్ 2023 16 పేజీలు


## తెలంగాణ రాష్ట్రం వెనుకబాటుకు కారణం కాంగ్రెస్



2లో...

# దొరల తెలంగాణ కాదు ప్రజా తెలంగాణ కావాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ధనిక తెలంగాణ రాష్ట్రం బిఆర్ఎస్ పాలనలో అప్పుల పాలు అయిందని ప్రజాస్వామ్య తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ సైనికులుగా పోరాడాలని ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. దేశ సంపదను అదానీకి ప్రధానీ మోడీ దోచిపెడుతున్నారని, దేశాన్ని రక్షించేందుకు సైనికుడిలా పనిచేస్తానన్నారు.

- ప్రజాస్వామ్య తెలంగాణకు ఐకమత్యంతో పోరాడుదాం
- ధనిక రాష్ట్రంలో అప్పుల పాలు, ఆత్మహత్యలు
- మూతపడ్డ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తాం
- పసుపు ధర రూ.15 వేలు వరకు పెంచుతాం
- ప్రతి పంట దినుసులకు రూ.500 మద్దతు ధర కల్పిస్తాం
- దేశం కోసం సైనికుడిలా కాపలా ఉంటా
- బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎంల చీకటి ఒప్పందం
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపడుతాం
- ప్రతి నిరుపేద ఇల్లు నాదే
- విజయభేరి యాత్రలో రాహుల్‌గాంధీ



2 లో..

## ఎన్నికల నిర్వహణలో అధికారులు అవగాహన కలిగి ఉండాలి

### ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణలో జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

2వ పేజీలో...

## దుర్గాదేవి నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

2 లో..




**కరీంనగర్ ప్రభాతవార్త:** దుర్గష్టమిని పురస్కరించుకొని దేవి నవరాత్రుల అనంతరం అమ్మవారి విగ్రహాల నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో అమ్మవారి విగ్రహాల నిమజ్జనం, బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.

- బతుకమ్మ పండుగకు లైటింగ్, శానిటేషన్ పనులు చేపట్టాలి
- దసరా రావణసురుని దహానానికి రాజకీయ పరమైన కార్యక్రమాలు ఉండరాదు
- ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి

# దొరల తెలంగాణ కాదు ప్రజా తెలంగాణ కావాలి





మొదటి పేజి తురువాయి..

ఈసారి తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు దొరలు,ప్రజల మధ్య జరుగుతున్న ప్రతి ఒక్కరూ పులుల్లా గర్జించి ప్రజాస్వామ్య తెలంగాణను సాధించుకోవాలని పేర్కొన్నారు.విజయభేరి యాత్రలో భాగంగా శుక్రవారం కరీంనగర్ నుండి బయలుదేరి గంగాధర పూడూర్ కొండగట్టు మీదుగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో రాహుల్‌గాంధీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,జగిత్యాల కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ అగ్ర శ్రేణులతో కలసి రాహుల్‌గాంధీ పాల్గొని ప్రసంగించారు.రోడ్‌షోకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం పలికారు.అంతకుముందు జెఎన్టీయు కళాశాల,నూకపల్లి చౌరస్తా వద్ద అభిమానుల కోరిక మేరకు హోటల్లో దోశవేసి అక్కడున్న వారికి తినిపించారు.అలాగే అక్కడే ఉన్న కొంతమంది మహిళలతో మాట్లాడి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్వయం పాలన,సామాజిక తెలంగాణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఉద్యమిస్తే పది సంవత్సరాలుగా కేవలం కెసిఆర్ కుటుంబమే తెలంగాణను పాలిస్తోందని విమర్శించారు.ఎన్నో ఏళ్ల పోరాడి సాధించుకుంటే భూకబ్జాలు,మైనింగ్,లిక్కర్,ఇసుక మాఫియాలతో తెలంగాణ కెసిఆర్ కుటుంబం కబంధ హస్తాల్లో మగ్గుతోందని రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామిక తెలంగాణ తీసుకువస్తామని చెప్పారు.తెలంగాణ రావడం సంతోషంగా ఉందని చెబుతూ,నాకు తెలంగాణతో ఉన్న బంధం రాజకీయ బంధం కాదని,ప్రేమ,అభిమానం,ఆప్యాయత,కుటుంబ సంబంధమని రాహుల్ పేర్కొన్నారు. ఈ బంధం నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీలతో వచ్చిందని రాహుల్ అన్నారు.తెలంగాణ ఇస్తే రాజకీయంగా పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా సబ్బండ వర్గాల ప్రజలకోసం సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు.మూత పడిన చక్కెర ఫ్యాక్టరీలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పుణఃప్రారంభం చేస్తామని వెల్లడించారు.పసుపుకు రూ.12 వేల నుండి 15 వేలు మద్దతు ధర,వరికి క్వింటాళుకు 500 మద్దతు ధర, కల్పించి రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాహుల్‌గాంధీ భరోసా ఇచ్చారు.బిజెపి,బిఆర్ఎస్,ఎంఐఎం చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని మండిపడుతూనే ఈ మూడు పార్టీలు ఒకవైపు ఉంటే కాంగ్రెస్ ప్రజల వైపు ఉందన్నారు.పార్లమెంట్‌లో ప్రతి బిల్లుకు బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందన్నారు.కాంగ్రెస్‌పార్టీని అడ్డుకునేందుకు,బిజెపికి ఎన్నికల్లో లబ్ధి చేకూర్చేందుకే ఇతర రాష్ట్రాల్లో ఎంఐఎం పోటీ చేస్తుందన్నారు.దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఓబిసి కుల గణన చేపడుతామని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు.ఓబిసి జనాభా ఎంత ఉందో తెలిస్తేనే వారికోసం బడ్జెట్ కేటాయింపులు చేసే అవకాశం ఉంటుందన్నారు.కుల గణనపై ప్రధానిమోడీ,ముఖ్యమంత్రి కెసిఆర్ నోరు మెదపట్లేదని రాహుల్‌గాంధీ విమర్శించారు.90 మంది ఐఎఎస్,ఐపిఎస్ అధికారులు అగ్రవర్ణాల వారే ఉండగా ఓబిసి అధికారులు కేవలం ముగ్గురే ఉన్నారని,లక్షల కోట్ల బడ్జెట్‌ను ఎవరికీ ఎంత కేటాయించాలో నిర్ణయించేది వాళ్లేనని రాహుల్ ఆరోపించారు.బిజెపి ప్రభుత్వం నాపై కేసులు మోపి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా ఇల్లు ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తుంటే ముందుగా నేనే ఖాళీ చేశానని చెబుతూ దేశంలోని ప్రతి నిరుపేద ఇల్లు నాదేనని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.తెలంగాణలో సోదరి ప్రియాంకను ప్రచారానికి రావాలని ఆహ్వానించానని ములుగు వచ్చిందని చెబుతూ మళ్లీ తెలంగాణలో ప్రచారానికి వస్తుందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజల తెలంగాణ ఏర్పడబోతోందని అన్నారు.మీ జోష్ చూస్తుంటే కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమనిపిస్తుందని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు.నా తన ప్రసంగాన్ని తెలుగులో బాగా అనువాదం చేశారని ఎమ్మెల్సీ,జగిత్యాల కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డిని రాహుల్‌గాంధీ అభినందించారు.జగిత్యాల అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి ధర్మపురి అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని వచ్చేది ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు పులులై గాండ్రించి కెసిఆర్‌ను తరిమికొడుతారని మాట్లాడి కార్యకర్తల్లో జోష్‌ను నింపారు.అనుకున్న సమయానికే రాహుల్‌గాంధీ రావడం,అరగంట ప్రసంగంలో మోదీ,కెసిఆర్, ఎంఐఎంలపై విరుచుకుపడ్డారు.జగిత్యాల రాహుల్ రోడ్‌షో సక్సెస్ అయ్యింది.కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు కెసి వేణుగోపాల్, మణిక్యరావు ఠాక్రే,విష్ణునాథ్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మధుయాష్కిగౌడ్, సీతక్క,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్,బండ శంకర్, నాగభూషణం, విజయలక్ష్మి, శోభారాణి,కొత్త మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం వెనుకబాటుకు కారణం కాంగ్రెస్

మొదటి పేజి తురువాయి..

**- ఢిల్లీ పార్టీల చేతికి అధికారం ఇవ్వకండి - కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీకి ఉనికి లేదు**

**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం వెనుకబాటుకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ విమర్శించారు. ఢిల్లీ పార్టీల చేతిలో అధికారం పెడితే మళ్ళీ తెలంగాణ అధికారంలోకి వెళ్లిపోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బస్సు యాత్రలో అన్ని అసత్యాలే మాట్లాడారని మంత్రి ఆరోపించారు. శుక్రవారం కరీంనగర్‌లోని మీసేవ కార్యాలయంలో మంత్రి గంగుల కమలాకర్ ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ గురువారం కరీంనగర్ పర్యటించి చేసిన వాఖ్యలపై మంత్రి స్పందించారు. ఎవరో స్క్రిప్టు రాసిస్తే చదువుతున్నారే తప్ప, అందులో ఏది అవాస్తవం ఏది వాస్తవం కాదో గమనించడం లేదన్నారు. కాళేశ్వరం పథకంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని పాత పాటే పాడారని, అసలు ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్లు ఖర్చు అయితే, లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుందో ఆయనే చెప్పాలన్నారు. రాహుల్ గాంధీ పెద్దపల్లిలో పర్యటించినప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తే వాస్తవాలు తెలిసేవని ఎద్దేవా చేశారు. రైతులను అడిగితే తెలిసేది కాళేశ్వరం నీళ్లు వచ్చాయా రాలేదా చెప్పేవారిని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో భూములకు సంబందించిన ఒక్క రికార్డుపైన ఆధునీకరణ చేసిందా అని ప్రశ్నించారు. భారత దేశంలో రెండు సార్లు రుణమాఫీ చేసిన ఏకైక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాత్రమే అని వ్యాఖ్యానించారు. కర్ణాటక ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు హామీలు అమలుచేస్తామని హామీ ఇచ్చి, ఐదు నెలల్లోనే అంధకారంలోకి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని విమర్శించారు. కర్ణాటకలో రోజుకు వ్యవసాయరంగానికి 7 గంటలు కరెంటు ఇస్తామన్నారు. కనీసం రెండు మూడు గంటలు కూడా ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200ల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించారు. కానీ అక్కడి ప్రజలు మాకు ఉచితం వద్దు, కరెంటు ఇవ్వండని రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారని, అన్న భాగ్య స్కీం కింద 10 కిలోల బియ్యం ఇస్తామని, స్టాక్ లేవని చేతులెత్తేసారని తెలిపారు. శక్తి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం అని చెప్పి, బస్సులు స్టాప్‌లలో అపడం లేదని ఆరోపించారు. డిజిల్ లేక బస్సులు నిలిపివేయటంతో ఆర్టీసీ సంస్థ దివాళా తీసిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంట్లో మహిళకు రూ.2వేలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు హామీని నిలబెట్టుకోలేదన్నారు. జాతీయ పార్టీ కాంగ్రెస్ ఒక్కో రాష్ట్రంలో ఒక్క రంగు మార్చుతుందన్నారు. తెలంగాణలో పింఛన్ రూ.4వేలు ఇస్తామని చెపుతున్న కాంగ్రెస్, మిజోరాంలో రూ.2,500లకు పరిమితం చేసిందన్నారు. తెలంగాణలో వంటగ్యాస్ రూ.500లకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మిజోరాంలో రూ.750కి ఇస్తామంటోందన్నారు. తెలంగాణలో రూ.10లక్షల వరకు ఆరోగ్య భీమా కల్పిస్తామని చెపుతున్న కాంగ్రెస్ మరీ మధ్యప్రదేశ్‌లో రూ.25లక్షలు ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిందని వివరించారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెపుతున్న కాంగ్రెస్ మధ్యప్రదేశ్‌లో మాత్రం రూ.1500 ఇస్తామని ప్రకటించిందని, ఒక్కో రాష్ట్రంలో ఒక్కోల జాతీయ పార్టీ హామీలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్‌ని నమ్మి ఓటు వేస్తే కర్ణాటక మాదిరిగానే తెలంగాణ ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ బలిదానాలు జరగడానికి కాంగ్రెసే కారణమన్నారు. బీసీలకు కులగణన చేపట్టామని మొత్తుకుంటున్నా కాంగ్రెస్, బీజేపీలు పట్టించుకోలేదాన్నారు. సంఖ్య బలం ఆధారంగా రాజ్యాధికారం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. దేశంలో వెనుకబడిన శ్రేణుల శాతం చెప్పాలన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రి శాఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఉనికి లేదన్నారు. జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో మాదిరిగా హామీలు ఇస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. 1950లో తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 50 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఎలా ఉంది, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలు గమనించాలన్నారు. ప్రెస్ మీట్‌లో నగర్ మేయర్ సునీల్‌రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు హరిశంకర్ పాల్గొన్నారు.

## దుర్గాదేవి నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి






మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మండపాల్లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనం కొరకు మానకొండూర్, కొత్తపల్లి, చింతకుంట, రేకుర్తి, ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేపట్టాలని అన్నారు. చెరువులలో నిమజ్జనం కొరకు అవసరమయ్యే నీటిని నింపాలని, చెరువల వద్ద క్రెయిన్‌లు, లైటింగ్, సానిటేషన్ పనులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లాలో మున్సిపల్ కమీషనర్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. దసర పండుగ సందర్భంగా రావణ దహన కార్యక్రమాలకకు ఎన్నికల నియావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లాంఘన జరగకుండా కార్యక్రమ నిర్వహకులు ముందస్తు అనుమతిని తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సిపి ఎల్.సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ఇంచార్జీ డిఆర్ఓ పవన్‌కుమార్, అడిషనల్ డిసిపి శాంతిభద్రతలు లక్ష్మీ నారాయణ, కరీంనగర్ డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్య అధికారి లలిత దేవి, ఆర్డిఓ కే.మహేశ్వర్, ఎసిపిలు, మున్సిపల్ కమీషనర్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో అధికారులు అవగాహన కలిగి ఉండాలి

మొదటి పేజి తురువాయి..

పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైఇడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన విధులపై శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, శ్యాంప్రసాద్ లాల్‌లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనలపై అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉంటే సమ్మకంతో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధులపై ఎన్నికల కమీషన్ అందించే పుస్తకాలను సంపూర్ణ చదవాలని అన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలోపాటించాల్సి నిబంధనలు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిధ ప్యాట్ మధ్యలో కనెక్షన్, ఓటింగ్ కంపార్ట్మెంట్ రూపొందించడం, ఓటరు గోప్యంగా తన ఓటు హక్కు వినియోగించేందుకు అవకాశం కల్పించడం వంటి ఏర్పాట్లపై అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ప్రణాళికబద్ధంగా ఎన్నికలు నిర్వహించడం కోసం ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించుకొని వాటికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ నిబంధనల మేరకు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని, పోలింగ్ కేంద్రం పరిధిలో వంద మీటర్ల పరిధిలో రెండు రోజుల వరకు ప్రిసైడింగ్ అధికారికి జ్యుడీషియల్ హక్కులుంటాయని తెలిపారు.ఎన్నికల కమీషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, వాటిపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ మధు, హరిప్రసాద్, జాకీర్ హుస్సేన్‌ల ద్వారా ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్, తహశీల్దార్, సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తదితరులున్నారు.




# ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడిన యువకులను నయవంచన చేసిన బీఆర్ఎస్

**సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి**

**గోరంటాలలో భారిగా కాంగ్రెస్‌లోకి చేరికలు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ సాధనకై తమ ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాటం చేసిన యువకులను బీఆర్ఎస్ ప్రభుత్వం నయవంచనకు గురిచేసిందని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందంర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్యక్షతన గ్రామానికి చెందిన కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామ చంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అంజాగౌడ్, అస్లాం, అనిల్‌గౌడ్ ఆధ్వ ర్యంలో గ్రామానికి చెందిన భారిగా యవకులు, ప్రజలు కెకె సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కెకె మాట్లాడుతూ తొమ్మిదన్నర ఏళ్ల నుంచి ఉద్యోగ ప్రకటనలు చేయడమే కాని ఉద్యోగాలు భర్తికాలేదన్నారు. వేసిన కాస్తా కుస్తా పోస్టులు లీకేజీలు, అమ్ముకోవడాలే జరిగిందని మండిపడ్డారు. రాష్ట్రం వస్తే సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి జరిగి ప్రజలంతా సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆశపడిన యువకులందరికి ఈ రోజు నిరాశ మిగిలిందన్నారు. మరి కొద్ది రోజుల్లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి ప్రజల ఆకాంక్ష నేరవేర్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం ఏర్పాటు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీగానున్న రెండు లక్షల ఉద్యోగాలు భర్తిచేస్తుందని తెలిపారు. సామాజిక వర్గానికి చెందిన చెందిన కొమిరిశెట్టి తిరుపతి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో గ్రామంలోని యువకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీటిసీ పర్శరాములు, నాయకులు గుర్రం రాజుగౌడ్, సత్యంలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన పలువురికి ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎంబిఎ ఫలితాల్లో ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల హవా

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎంబిఎ ఫలితాల్లో పెద్దపల్లి ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గురువారం విడుదల చేసిన ఫలితాల్లో కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అత్యధిక మార్కులు, ర్యాంక్‌లు సాధించారు. ఉత్తమ ఫలిఆలు సాధించిన ఎంబిఎ రెండో సెమిస్టర్‌లో బి.అశోక్ 8.56, ముస్కాన్ 8.41, డి.శరణ్య 8.30, జి.శిరీష 8.30, జి.భవానినీ 8.30 జిపి, ఎంబిఎ నాలుగో సెమిస్టర్‌లో నీలా, సానా, అఖిల, నవీన, ఆపై జిపిఎ సాధించిన మరెందరో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. వీరిని కళ్ళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ఆశలను వమ్ము చేయకుండా ట్రినిటి ఫలితాలు ప్రతీ ఏడాది ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఎవో సురేష్, రాజిరెడ్డి, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ కౌశల్య, రాంమోహన్, రమేష్, శ్రీలత, శ్రావణి తదితరులున్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడు తంగళ్లపల్లి చక్రపాణి రాజీనామా

**పార్టీలో కొందరి ఆధిపత్య పోరు,ఒంటెద్దు పోకడలే తన రాజీనామకు కారణం**

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తంగేళ్లపల్లి చక్రపాణి ఎండపల్లి మండల ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమక్షంలో శుక్రవారం పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఎండపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలో కొందరూ ఒంటెద్దు పోకడవల్లే రాజీనామా చేస్తున్నానని తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి బిజెపి మండల అధ్యక్షులుగా పార్టీలో సేవ చేస్తున్నానని, ఐదేళ్ల పార్టీలో అందరిని సమన్వయ పరుస్తూ, పార్టీని అభివృద్ధి చేశానని, గత సంవత్సరం నుండి పార్టీలో ఓ సామాజిక వర్గం, అదిపత్యం కొనసాగడమే కాకుండా, పార్టీ కార్యకర్తల్లో సమన్వయ లోపం ఏర్పడిందని అన్నారు. ఈ మధ్య పార్టీలో ఓ నాయకుని ఒంటెద్దు పోకడలు, పార్టీ సమన్వయ లోపమే తన రాజీనామకు కారణమని, అనేక ఒడిదొడుకులతోనే పార్టీకి సేవలు అందించానని అన్నారు. పలుమార్లు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహిస్తే ఎన్నికలతో 8 ఓట్లతో బిజెపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన తనపై నియామకపత్రాల ద్వారా జిల్లా ఉపాధ్యాక్షునిగా నియామకమైన గాజుల మల్లేషం, నియోజకవర్గ కన్వీనర్‌గా నియామకమైన కట్కూరి సత్యం పెత్తనం చెలాయిస్తున్నారని మండిపడ్డారు. వీరు ఇరువురు గడ్డం వివేక్ వెంకటస్వామిని తప్పుదోవ పట్టిస్తున్నారని పార్టీలో చేరి తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. వారు డబ్బుకే ప్రాధాన్యత ఇచ్చి పార్టీకి సేవ చేయడం మరిచారని అన్నారు. వారి ఒంటెద్దు పోకడతో వెల్గటూర్, ఎండపల్లి మండలంలో పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఇప్పటికైనా స్పందించి వారిని పార్టీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. తాను ఏ పార్టీలో చేరబోయేది తన అనుచర వర్గంతో ముఖ్య కార్యకర్తలతో చర్చించిన అనంతరం తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట రాజీనామా చేసిన వారిలో గొడిసెల పేట మాజీ సర్పంచ్ భవాని చక్రపాణి, వార్డు సభ్యులు ఒడిగ రజితరవి, మండల ఉపాధ్యాక్షులు ఒడిగ రవి, మహిళ అధ్యక్షురాలు గంగుల విజయ, ఆల్క సరళ, సభ్యురాలు గంగుల అమృతమ్మ, మాల సంఘం అధ్యక్షులు ఆల్క ఎల్లయ్య, ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు గజ్జల నర్సయ్య, మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు మెతుకు దశరథం, ఆల్క మల్లయ్య, ఆల్క రాజేశం, కాంపెల్లి నర్సయ్య, అరికిళ్ల లచ్చయ్య, కళ్లెపల్లి లచ్చయ్య, కొమ్ము సంతోష్, అరికిళ్ల రవి, మోతుకు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యాక్షులుగా స్వామి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ధర్మపురికి చెందిన కనుకుల స్వామి తండ్రి గుండయ్యను జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం ఉపాధ్యాక్షులుగా నియమిస్తూ నియామకపత్రం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టివి సత్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సంకోజు తిరుమల్, సిరికొండ అశోక్, సిరికొండ సత్తయ్య, కుంబాజి రవిప్రసాద్ పాల్గొన్నారు. స్వామి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన విశ్వబ్రాహ్మణ కుల బాంధవులకు, జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టివి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి సంకోజు వెంకటరమణచారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్‌లు

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పాశిగామ సర్పంచ్ బొప్పు తిరుపతి, వెంకటపూర్ సర్పంచ్ పల్లె అశోక్, సూరారం సర్పంచ్ బండారి లచ్చయ్య, రాంనూర్ సర్పంచ్ బొడుక మంజుల-గంగయ్య, ఎండపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ మద్దుల గోపాల్‌రెడ్డిలు గురువారం పిపిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, జగిత్యాల డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి రేవంత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు గుండాటి జితేంధర్‌రెడ్డి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రమేష్, వెల్గటూర్ సర్పంచ్ మెరుగు మురళిగౌడ్, ఉపసర్పంచ్ సందీప్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రావు, అసెంబ్లీ యూత్ అధికార ప్రతినిధి గాజుల విజయ్, రమేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, నరేష్, లక్ష్మణ్, అజయ్, సంతోష్, వెంకటేష్, సంగతి వెంకటస్వామి, మన్నె జితేంధర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అవతారంలో దుర్గామాత అమ్మవారు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు శుక్రవారం సరస్వతి అమ్మవారు అవతారంలో దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున మహిళలుఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో దుర్గామాత పూజలు ఘనంగా జరిగాయి. శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మంగళహారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నధాన కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా నల్ల

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గం కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన దిలీప్ గత కొన్ని రోజుల క్రితం ఆక్సిడెంట్ జరిగి కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆడ్మిట్ కాగా, వారు ఆసుపత్రి బిల్లు కట్టలేని పరిస్థితి ఉందని, బిల్ కట్టలేక 3 రోజుల నుంచి ఆసుపత్రిలోనే ఉంటున్నారని నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డికి సమాచారం ఇచ్చారు. దీంతో స్పందించిన ఆయన డాక్టర్లతో మాట్లాడి 10వేల రూపాయల బిల్ కట్టి అలాగే మిగతా బిల్ డిస్కౌంట్ చేయించి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వారు ఆపదలో ఉన్న సమయంలో అండగా నిలిచిన నల్ల మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎల్లవేళలా రుణ పడి ఉంటామని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్, బండపల్లి, మర్రిగడ్డ గ్రామాలకు చెందిన సుమారు 150 మంది యువకులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి బోయినపల్లి వినోద్ కుమార్, జడ్పి చైర్ పర్సన్ న్యాల కొండ అరుణ రాఘవ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యల ఆధ్వర్యంలో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చింతపల్లి మునీందర్ రెడ్డి కూడా పార్టీలో చేరగా, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు కండువా కప్పారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు పలువురు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందని, చల్మెడ గెలుపు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# రాఘవపట్నంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం


**మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి**
**ప్యాక్స్ చైర్మన్ డా.రాజసుమన్ రావు**

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామాల్లో సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ,ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ప్యాక్స్ ఫోరంల అధ్యక్షుడు డా.రాజసుమాన్‌రావు,బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్ సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీ గ్రామ శాఖల అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాజసుమన్‌రావు మాట్లాడుతూ రాఘవపట్నం గ్రామం అంటే మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ప్రత్యేకమైన అభిమానం ఉన్నదని,ఇక్కడి నాయ కులు,కార్యకర్తలు క్రమ శిక్షణగా పనిచేస్తారని చాలా సందర్భాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పుతుంటారని,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఆసరాగా నిలిచాయని, అదేవిధంగా కెసిఆర్ బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చడానికి ఎంతో ముందు చూపుతో ఆలో చిస్తూ బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రవేశపెట్టారని ఈ మ్యానిఫెస్టో ప్రతి పేదింటి వారికి ఉపయోగపడే విధంగా రూపొందించారని తెలిపారు.అలాగే మన కెసిఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతుందని, రాబోయే ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మన ప్రియతమ నాయకులు ఓటమి ఎరుగని నాయకుడు,ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని దానికోసం మనమందరం ఈ 40 రోజులు సైనికుల్లాగా పనిచేయాలని అన్నారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్ మాట్లాడుతూ రాఘవపట్నం గ్రామాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ దత్తత తీసుకొని గ్రామాన్ని జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చారని,దానికోసం స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు ఎంతో సహకరిం చారని మంత్రి గ్రామంలో అన్ని కుల సంఘ భవనాలు, సిసిరోడ్లు,డ్రైనేజిలు,ఆర్ అండ్ బి రోడ్డులు, బ్రిడ్జిలు,గోదాముల నిర్మాణం చేపట్ట డానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేసారని అన్నారు.గత ఎన్నికల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి ఎలాగైతే మెజార్టీతో ఇచ్చి గెలిపించుకున్నామో దానికి రెట్టింపు మెజార్టీ ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని,కొత్త,పాత అనే బేధం లేకుండా అందరూ కలిసిమెలిసి,ఊర్లో ప్రతి ఇంటికి మన ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు తెలపాలని,ప్రతి ఒక్కరినీ కలుపుకొని పని చేయాలని,రాబోయేది మన ప్రభుత్వమే, కాబట్టి పనులు చేసేది మేమె అని ప్రజలకు నమ్మకం,ధైర్యం భరోసా ఇవ్వాలని,ఇన్నిరోజులు ఈశ్వరన్న మనకు సేవా చేసాడు ఇప్పుడు మనం సైనికుల్లాగా పనిచేసి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.అలాగే నవంబర్ 2వ తారీఖున ధర్మపురిలో ఎలక్షన్ ప్రచారంలో భాగంగా కెసిఆర్ బహిరంగ సభ ఉంది కాబట్టి రాఘవపట్నం గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతిగౌడ్,మోహన్,కసాని గంగాధర్,కట్ట మల్లేష్,బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు క్యాతం రవీంధర్‌రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎరవేని రమేష్,ప్యాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి,సర్పంచ్‌లు రాగం శంకరయ్య, ఎంపిటిసి మధుకర్‌రెడ్డి,,ఉపసర్పంచ్ ఒడ్నాల అంజన్న,ప్యాక్స్ డైరెక్టర్ జలేంధర్,ఎఎంసి డైరెక్టర్ కాళ్ల రాజన్న,మాజీ ఎంపిటిసి బుర్ర రాజేంధర్‌గౌడ్,బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరవేని రవి,కుంబాల రాజిరెడ్డి,పార్టీలో వివిధ హోదా కలిగిన నాయకులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## శ్రీనివాసరాజు మృతి పట్ల నివాళి

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది నన్నపరాజు శ్రీనివాస్‌రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల జడ్జీ, బార్ సభ్యుల ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి, ఘన నివాళురల్పించారు. ఈ సందర్భంగా జడ్జీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస్‌రాజు బార్ సభ్యులతో అందిరితో కలుపుగోలుగా ఉంటూ న్యాయవాదులకు వృతి పట్ల ఎన్నో మెలకువలు నేర్పినట్లు కొనియాడారు. ఆయన మృతి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి బైరి విజయ్, అసోసియేషన్ నాయకులు కొపంల్లి సురేష్, సుతారి శ్రీనివాస్, రాజశేఖర్, ఆంజనేయులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాతకు బోనాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని త్రిశక్తి మాతా ఆలయం, శ్రీదుర్గామాతాలయం, శ్రీశివమార్కండేయ కోటి నవదుర్గామాతాలయంలో గురువారం రాత్రి ఘనంగా దుర్గామాతకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు, అబిషేకార్చకులు, కుంకుమ పూజలు, అక్షరాభ్యాసాలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారి ఒడిబియ్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మన్నపేట్‌లో చండీ హోమం

ధర్మపురి,ప్రభాతవార్త :



దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ధర్మపురి మండలం దమ్మన్నపేట్ గ్రామంలో దుర్గామాత సేవ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం చండీ హోమం నిర్వహించారు.దమ్మన్నపేట గ్రామంలో మొదటిసారిగా స్థానిక వీరభద్ర స్వామి ఆలయం ఆవరణలో దుర్గ మాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.భక్త మండల సభ్యులు ఉదయం వేళలో చండీ హోమం కార్యక్రమం నిర్వహించారు.ధర్మపురికి చెందిన వేద పండితులు ఉదయం వేళలో దుర్గామాతకు పూజలు నిర్వహించి,ఆలయం ఆవరణలో చండీ హోమం నిర్వహించారు.అనంతరం గ్రామంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గరుడ, సింహ వాహనాలపై ఊరేగిన శ్రీవారు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీవేంకటేశ్వరాలయంలో స్వామి వారు గరుడ, స్థానిక అష్టలక్ష్మీ ఆలయంలో శ్రీవారు సింహ వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా స్వామి వారి రథయాత్రకు పెద్ద సంఖ్యలో భక్తులు పుర వీధుల గుండా మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఈఓ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో జిల్లా సమాచర పౌర సంబంధాల శాఖ అధ్యర్యంలో సాంస్కృతి సారధి కళాకారుల పాటలతో ఓటు హక్కుపై అవగాహణ కల్పిం చారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు ఓటు హక్కును డబ్బుకు మధ్యనికి లోంగ కుండ ఓటును సక్రమంగా వినియోగించుకొవాలన్నారు. ఈకార్య క్రమంలో కళాకారులు పరుశురాం గౌడ్,మహిపాల్, రాజేంధర్, ప్రవీణ్ కుమార్, రమేష్,కార్యదర్శి శ్రీనివాస్,బిఎల్‌ఓలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతకుంటలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని చింతకుంట్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని భారీ మెజార్జీతో గెలుపించాలని కోరారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని, దేశంలో అవినీతి లేని పాలనను తీసుకురావాలంటే బీజేపీకి పట్టం కట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, నాయకులు వినోద్‌రెడ్డి, మల్యాల తిరుపతి, మారుతి, విష్ణు, వెంకట్‌గౌడ్, కములాకర్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భవాని మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



శ్రీ భవానీ భక్త బృందం,శ్రీ శివ దుర్గా సేవా సమితి, భవాని నగర్ సంక్షేమ సంఘం,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భవాని మాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్‌లు,పట్టణ నాయకులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై చేరికలు

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనార్టీ నాయకులు,యువకులు 50 మంది మైనార్టీ పార్టీ అధ్యక్షుడు ముజ్జు ఆధ్వర్యంలో బిఆర్ఎస్పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా జగిత్యాల బిఆర్ఎస్పార్టీ కార్యాలయం మోతె రోడ్డులో పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2 లక్షల 13 వేల మంది ఆడబిడ్డలకు షాదిముబారక్ చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 204 మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో 5 మైనార్టీ రెసిడెన్షియల్ పాఠ శాలలు,కాలేజి ఉండగా 3200 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో ఒక్కో విద్యార్థిపై 1 లక్షపైగా ఖర్చు చేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీ లకు 20 లక్షల స్కాలర్ షిప్ అందిస్తూ విదేశీ విద్య ఓవర్సీస్ స్కాలర్ షిప్ అందిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో కుల,మత అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో 1000కి పైగా గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని,దేశంలో ఎక్కడ లేని విధంగా విద్య అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు.25 లక్షల మందికి, గురుకులాల్లో 8 లక్షల మందికి సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామని అన్నారు.గురుకుల విద్యార్థులకు క్రీడా,ఎంసెట్, ఆర్మీ, ఎయిర్ఫోర్స్ లలో పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందిస్తున్నామని అన్నారు.గతంలో మైనార్టీలను ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే వాడుకున్నారని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పార్టీ చేతల ప్రభుత్వమని మాటల ప్రభుత్వం కాదని అన్నారు.అభివృద్ధిని ప్రతిపక్షాలు కళ్ళతో చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, అమీన్,ఫారుక్,పిన్ను, కమాల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యర్థులు కలిసి ప్రచారం చేసిన వేళ .. ఆసక్తికర సన్నివేశం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



ఎన్నికలంటేనే సాధారణంగా దాదాపు యుద్ధ వాతావరణం నెలకొంటుంది.అలాంటిది రెండు వేరు వేరు పార్టీలకు చెంది కలిసి ఒకే చోట ప్రచారం నిర్వహిస్తే ఎలా ఉంటుందో మీరే ఊహించుకోండి.దీనికి తోడు గతంలో అందరూ కలిసి ఒకే పార్టీలో కాలక్రమేన మనస్పర్థలతో వేర్వేరు పార్టీల నుండి ప్రచారం నిర్వహిస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి.ఇలాంటి సంఘటన శుక్ర వారం కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో చోటుచేసుకుంది.పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.గతంలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన బొడిగె శోభ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తూ తన ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో మండలంలోని చెప్యాల గ్రామంలో ప్రచారానికి రావడం జరిగింది. అంతకుముందే కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మిన్నేని రాజనర్సింగరావు ,స్థానిక సర్పంచ్ రాజశేఖర్రెడ్డి,ఎంపిటిసి మల్లారెడ్డి,ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలోని ఒకవర్గానికి చెందిన సంఘ భవనంలో ఆ వర్గానికి చెందిన వ్యక్తులతో ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం నిర్వహిస్తుండగా మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ అక్కడికి చేరుకొని వారితో పాటు సమానంగా కూర్చుని తాను కూడా ప్రచారం నిర్వహించడం అందరినీ ఆలోచనలో పడేసింది.టిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందే ముఖ్యమంత్రి కెసిఆర్ను విమర్శిస్తూ వ్యాఖ్యలు చేయడం గందరగోళాన్ని సృష్టించింది ఇది ఏది ఏమైనప్పటికీ రెండు పార్టీలకు చెందిన నాయకులు ఒకే చోట ప్రచారం నిర్వహించడం మండలంలో సంచలనం రేకెత్తించింది.

## ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం మూల నక్షత్రం సందర్భంగా సామూహిక సరస్వతి పూజ,సామూహిక కుంకుమార్చన,కమలార్చనతో కళకళలాడిన మండపం.కనకదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అష్ట లక్ష్మీ దేవాలయ ఆవరణలో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రోత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా ఆరవ



రోజు శుక్రవారం కాత్యాయని రూపంలో కనకదుర్గ భక్తులకు దర్శనం ఇవ్వగా సాయంత్రం అమ్మ వారు సామూహిక కుంకుమార్చన, మంగళవాయిద్యాలు,కమలార్చనతో అమ్మవారు కళ కళలాడుతూ భక్తులకు దర్శన మిచ్చింది. ఉదయం సామూహిక సరస్వతి పూజలో భాగంగా చిన్నారులకు నోట్బుక్స్, పెన్లు,పలకలతో వేద పండితులు అక్షరాభ్యాసం చేపించారు. కమలార్చన, కుంకుమార్చనలో మహిళలు,భక్తులతో అమ్మవారు మండపం కిటకిటలాడింది. అనంతరం సప్త హారతులతో మండపం ప్రాంగణం భక్త కీర్తనలతో మారుమోగింది.

## బదిలీపై వెళుతున్న మండల సెర్ప్ సిబ్బందికి వీడ్కోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలంలో టి సెర్ప్ కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న టి సెర్ప్ కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్ సిహెచ్ సంతోష్ కోరుట్ల మండలంకి బి.రాజేందర్ కథలాపూర్ మండలానికి బదిలీ కావడం జరిగింది.ఈ సందర్భంగా జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయ ఆవరణలో వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా శాలువాలతో సన్మానించి,జ్ఞాపికలు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు ప్రాజెక్ట సంచాలకు ఎస్.సుదీర్ మాట్లాడుతూ ఉద్యోగ ధర్మంలో బదిలీలు సహజం అని,కానీ వృత్తి పట్ల అంకిత భావం, సమాజంలో ఉన్న ఆదరాభిమానాలు సంపాదించడం గొప్ప విషయం అని, జగిత్యాల రూరల్ మండలంలో ఇద్దరు సిసి లు ఇక్కడ విధులు నిర్వహించి మంచి ప్రగతిని సాధించడంలో కృషి చేశారని,అలాగే వెళ్లబోవు మండలాల్లో కూడా ఇలాగే విధులు నిర్వహించి మంచిపేరు సంపాదించి సెర్ప్కి మంచి పేరు తేవాలని అన్నారు.డిపియం ఎస్.వెంకటేష్, మండల ఎపియం వి.గంగాధర్,సిసిలుపి.గంగారాం,పి.విద్యాసాగర్, బి.రవీందర్, పి. మరియ,మంగ,సమాఖ్యల అధ్యక్షురాళ్లు యం. సత్తవ్వ,బి.గంగాభవాని,అన్నిగ్రామాల విఓ ఎలు,విఓ అధ్యక్షురాళ్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయ దుర్గాదేవి మాతని దర్శించుకున్న మాజీ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్-శ్యామలదేవి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సిద్దిపేట జిల్లా మద్రిపాడు గ్రామంలో విజయదుర్గ దేవి దేవాలయంలో శుక్రవారం అమ్మవారిని మాజీ సీనియర్ మంత్రి,జగిత్యాల ఎలక్షన్ ఇంచార్జీ గొడిసెల రాజేశంగౌడ్ దంపతులుదర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# జగిత్యాల వార్త

## బుజ్జి లింగం ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అభివృద్ధిపై సమావేశం

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పడకల్ గ్రామంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ చొప్పదండి బుజ్జిలింగం ఆధ్వర్యంలో గ్రామ కో ఆర్డినేటర్ నిమ్మ రాము అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు,అభివృద్ధిపై గ్రామంలోని ఎస్సీ కుల సంఘాల పెద్దలు,నాయకులు పార్టీ కార్యకర్తలు మహిళలు ప్రజలతో సమావేశం నిర్వహించడం జరిగింది.వచ్చే ఎన్నికల్లో ఈశ్వరన్నను భారీ మెజార్టీతో గెలిపించడానికి అందరం కృషి చేయాలని తీర్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పార్టీ కన్వీనర్ మాదాసు సత్తయ్య,మండల కో ఆర్డినేటర్లు గౌరి చిరంజీవి,లింగంపెల్లి లక్ష్మణ్,సొల్లు రాజేష్,గంధం రవి,సూరమల్ల ప్రభంజన్,రాయమల్లు,గ్రామ శాఖ అధ్యక్షులు మేకల అంజయ్య, గ్రామసర్పంచ్ కంది లావణ్య,విష్ణు,ఉపసర్పంచ్ అరిగెల స్వామి,వార్డు మెంబర్ నిమ్మ వరప్రసాద్,మాల సంఘం అధ్యక్షుడు మేకల నర్సయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదాసు తిరుపతి,మాజీ సర్పంచ్ మేకల రాజేశం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కమనీయం సరస్వతి పూజ

### విద్యార్థులచే సామూహిక పూజ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీ గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా 6వ రోజు అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.శుక్రవారం నిత్య పూజ,మంత్రపుష్పం,సాయంత్రం మాతలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలతో ప్రారంభం కాగా,అనంతరం అమ్మవారి సన్నిధిలో చిన్నారులకు సరస్వతి పూజ అక్షరాభ్యాసం నిర్ణయించారు.ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం కార్యనిర్వాహక సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు,కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకురాలు భోగ శ్రావణి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల పట్టణంలోని శ్రీ దుర్గా గాయత్రి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులు రాజేందర్,ప్రధాన కార్యదర్శి ఆముద రాజు,మహిళా మోర్చా నాయకురాలు మధురిమ,లక్ష్మి,మల్లీశ్వరి,సింగం పద్మ,దుర్గా గాయత్రి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సుజిత్‌రావుకు టికెట్ కేటాయించాలి

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా**

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :
కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కల్వకుంట్ల సుజిత్‌రావునే ఎంపిక చేసి టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరారు. శుక్రవారం రాహుల్ గాంధీ చేపట్టిన విజయోత్సవ బస్సు యాత్రలో భాగంగా కోరుట్లకు వచ్చిన కాంగ్రెస్ అగ్ర నాయకులు ములుగు ఎమ్మెల్యే సీతక్క, కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మధుయాస్కీగౌడ్‌లను ఖుతుబోద్దిన్ పాషా కలిసి కాంగ్రెస్ టికెట్‌ను సుజిత్‌రావుకు కేటాయించాలని విన్నవించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై, గతంలో కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ చేపట్టిన పథకాలపై కల్వకుంట్ల సుజిత్‌రావు విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమై ఉన్నారాని కాంగ్రెస్ అగ్ర నాయకులకు విన్నవిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యంపై వైద్యాధికారులు నిర్లక్ష్యం వహించరాదు

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి**

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



ప్రజలు ఆనారోగ్యం బారిన పడి వైద్యం నిమిత్తం ఆసుపత్రికి వచ్చినప్పుడు వారి ఆరోగ్యంపై వైద్యులు నిర్లక్ష్యం వహించరాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెంపేట గ్రామంలోని సుమారు 50మందికి పైగా విషజ్వరాల బారిన పడి ఇబ్బందులకు గురై మెట్‌పల్లిలోని పలు ఆసుపత్రిలలో చికిత్స పొందుతున్న తరుణంలో వారిని అల్లూరి మహేంధర్‌రెడ్డి కలిసి పరామర్శించి ఆరోగ్య సమాచారంను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ చికిత్స పొందుతున్న ప్రజల ఆరోగ్య సమాచారం గురించి వైద్యులను అడిగి తెలుసుకుని వారు త్వరగా కొలుకోనేలా చర్యలు తీసుకోవాలని మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్నారు. గ్రామంలోని ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్న విషయం జిల్లా వైద్యాధికారులకు తెలిపి సమస్యను త్వరగా పరిష్కారించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించి విషజ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వివరించాలని సూచించారు.

# 41ఎ కోర్టు నుండి పొందేలా చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీకి వినతి

మెట్‌పల్లి – ప్రభాతవార్త :
కాంగ్రెస్ విజయోత్సవ బస్సు యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంకు ఎఐసిసి అధినేత రాహుల్ గాంధీ వచ్చిన సందర్భంగా ఆయనను మెట్‌పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా 41/ఎ బెయిల్ 7సం.లలోపు శిక్షలు కల్గిన కేసులు ఉన్న వారికి



గతంలో మంజూరు అయ్యేదని ఇప్పుడు అట్టి బెయిల్‌ను రద్దు చేశారాని గతంలో మాదిరిగా కోర్టులో 41/ఎ బెయిల్ ఇచ్చే విధానంను పునరుద్ధరించాలని రాహుల్ గాంధీకి విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు న్యాయవాది షేర్ నర్సారెడ్డి, అబ్దుల్ ఆఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాతకు బోనాల సమర్పణ

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :
పట్టణంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు శుక్రవారం భక్తులు పెద్ద ఎత్తున బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళ భక్తులు పెద్ద ఎత్తున బోనాలను నెత్తిన పెట్టుకుని ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతో పుర వీధుల గుండా ర్యాలీగా వెళ్ళి దుర్గామాతకు భక్తిశ్రద్ధలతో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా చిన్నారుల వేషాధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అమ్మవారి దీక్షపరులు , కుల సంఘ సభ్యులు బొడ్ల రమేష్, పుప్పాల లింబాద్రి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం

మల్లాపూర్ – ప్రభాతవార్త :



దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజైన శుక్రవారం మండలంలోని కొత్తదాంరాజ్‌పల్లి గ్రామంలో దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వేద పండితులు కుంకుమార్చన నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నర్విహించారు. కాగా అన్నదాతగా సిఎస్ఆర్ ఫౌండేషన్ అదినేత చెన్నమనేని లతా శ్రీనివాస్ రావు దంపతులు వ్యవహ రించారు. కాగా అమ్మవారికి వేదమంత్రోచ్చరణాల మధ్య ఘనంగా మహిళ భక్తులు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం సరితా కమలాకర్, ఎంపిపి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, అమ్మవారి దీక్షపరులు, సేవా సమితి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామికి వెండి వడ్డాళం సమర్పణ..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంటలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయ మూల విరాటికి 250 గ్రాముల వెండితో వడ్డాలమును గోదావరిఖని వాస్తవ్యులు గోషిక విజయ శంకర్ దంపతులు శుక్రవారం స్వామివారికి బహుమతిగా సమర్పించారు. ఆలయ ప్రాంగణంలోని దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు మహాలక్ష్మి అవతారాన్ని పురస్కరించుకుని శ్రీ అమ్మవారికి నిమ్మకాయ గాజుల మాలలు తయారు చేసి అలంకరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు డింగిరి ప్రవీణ్ కుమారచార్యులు, ఎలబాక ఫణిశర్మ, విజయ్ అయ్యగారు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మాగంటి భాస్కర్, ఆకుల రాజేందర్, మహేందర్, రామన్న, ఐలేష్, సంపత్, మూదం తిరుపతి, మోహన్, చుక్క ప్రవీణ్, కైలాసకోటి గణేష్, మారమూల శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిష్ట కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.
వేములవాడలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గౌరీ మాత ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. బతుకమ్మ తెప్ప వద్దకు విగ్రహం ఊరేగింపు కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మహిళలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండగని అన్నారు. ఆడపడుచులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

**మెట్‌పల్లి వార్త**

## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు..

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని శ్రీ బీరప్ప కురుమ సంఘం సభ్యులు కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో పార్టీలో చేరగా, వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, తాళ్లపల్లి సతీష్‌గౌడ్, జలగం అరవింద్‌రావు, రఘురాములు, బుర్ర నవీన్, మామిండ్ల అంజయ్య, వీరవేని మహేష్ తదితరులు ఉన్నారు.

## తక్కువ వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**-బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ విష్ణుకుమార్**

కోనరావుపేట,ప్రభాతవార్త



బ్యాంక్ ఆఫ్ బరోడాలో తక్కువ వడ్డీలకే రుణాలను అందిస్తున్నామని మేనేజర్ విష్ణుకుమార్ తెలి పారు. శుక్రవారం కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ బ్యాంక్‌లో అన్ని రకాల బంగారు అభరణాల పై ఇచ్చే రుణాలకు కేవలం రూ.0.72 పైసలకు మాత్రమే అందిస్తున్నా మన్నారు.కేవలం 20 నిమిషాల్లోనే రుణాలను వినియోగదారులకు మంజూరు చేస్తున్నామన్నారు. అదేవిధంగా రూ.3 లక్షల వరకు ఎలాంటి ప్రాసెసింగ్ చార్జీ కూడా ఉండదన్నారు. బంగారం నాణ్యతను బట్టి ఒక గ్రామంకు అత్యధికంగా రుణమిస్తామన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా పరిధిలోని గ్రామాల రైతులు, ప్రజలు, ఖాతాదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ అనుపాటి బాపురెడ్డి,బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతను శుక్రవారం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. వివిధ మండపాలలో నెలకొల్పిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో జరిగిన ప్రచారంలో భాగంగా కెకె అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొమిరిశెట్టి తిరుపతిలలో పాటు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల దొంగ హామీలకు మోసపోకండి

**- బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామంలో శుక్రవారం 60 వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఎస్పీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష హాజరై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజేపి ప్రభుత్వాలు చేస్తున్న దోపిడిని ప్రజలకు వివరిస్తూ బిఎస్పి అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. 10 సంవత్సరాలలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మంగపేట గ్రామానికి కనీసం రోడ్లు,కరెంటు స్తంభాలు కూడా వేయలేని దుస్థితి బిఆర్ఎస్ పాలనలో చూసామని, గతంలో ఐదు సంవత్సరాలు టిడిపి నుండి ఎమ్మెల్యేగా చేసిన చింతకుంట విజయ రమణారావు కూడా పెద్దపల్లి నియోజకవర్గ యువకులకు, మహిళలకు,రైతులకు చేసిందేమీ లేదన్నారు. పెద్దపల్లి పట్టణంలో డేటా సైన్స్ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి మంగపేట గ్రామం నుండి కెక్కెర్ల శ్రీవిద్య, కాసగోని శ్రీలేఖ,న్యాల అనూష అనే యువతి యువకులకు మంగపేట గ్రామం నుండే కాకుండా పెద్దపల్లి నియోజకవర్గం నుండి 120 మంది యువకులకు ఉచితంగా లక్షలలో సంపాదించుకునేలా ఉద్యోగలు కల్పించామన్నారు. అదికారం లేక ముందే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి నేడు మీ ముందుకు వచ్చి ఓటు అడిగే అర్హత పొందామన్నారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న దాసరి మనోహర్‌రెడ్డి ఐదు సంవత్సరాలు టిడిపి ఎమ్మెల్యేగా చేసిన చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి ప్రజలకు ఏం చేశారో తెలియజేయాలని ప్రశ్నించారు..? ఈ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల దొంగ హామీలకు మోసపోవద్దన్నారు. ఒక బీసీ బిడ్డగా మహిళగా బహుజనుల కోసం పోరాడుతూ అనునిత్యం ప్రజల వెంట ఉంటూ ప్రజల శ్రేయస్సు కోసం పోరాడే బిఎస్పి పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, కాల్వశ్రీరాంపూర్ మండల కోశాధికారి రాము, కాల్వశ్రీరాంపూర్ గ్రామ మహిళా కన్వీనర్ కుమ్మరికుంట శారద,ఓదెల మండల నాయకులు బీరం రవి,సందీప్,స్థానిక గ్రామస్థులు, యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్ రోజు రోజుకు మరింత బలపడుతున్న కాంగ్రెస్

**జూలపల్లి,ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు,ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్,వార్డు సభ్యులు,మాజీ సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్,సింగిల్ విండో డైరెక్టర్లు శుక్రవారం రోజున పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో ఏఐసీసీ కార్యదర్శులు, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూలపల్లి మండలానికి చెందిన ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు,డైరెక్టర్ మాదారపు శ్రీనివాస్ రావు,సింగిల్ విండో డైరెక్టర్ కాల్వల అంజయ్య, వెంకట్రావుపల్లి బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు దుగ్యాల శ్యాం సుందర్‌రావు,వార్డ్ సభ్యులు దుగ్యాల మనోహర్ రావు,బాషీనేని రాజేశ్వర్‌రావు, కీచులాటపల్లి మాజీ ఉపసర్పంచ్ కొత్త శ్రీనివాస్, వడ్కాపూర్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మహాంకాళి మొండయ్య, మాజీ విద్య కమిటీ చైర్మన్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నమనేని విద్యా సాగర్‌రావు, కాచాపూర్ గ్రామ వార్డు సభ్యులు పురెల్ల అంజయ్య, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# త్వరలోనే ఉద్యమకారుల భవిష్యత్ కార్యాచరణ

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలం పోత్కపల్లి లో తెలంగాణ ఉద్యమకారులు సమావేశం ఏర్పాటు చేసుకుని తమ భవిష్యత్ కార్యాచరణ పై చర్చించుకున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తెలిపారు. త్వరలోనే జిల్లాలో అన్ని మండలాల ఉద్యమాలతో జిల్లాస్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయం మేరకే ముందుకు వెళ్తామని తెలిపారు. అక్టోబర్ 29 ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఉద్యమకారుల ఐక్యతతో సమావేశంలో పాల్గొని భవిష్యత్ కార్యాచరణ పై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అందరం కలిసికట్టుగా ఏకమై ఒకే మాటకి కట్టుబడి ఉందామని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంతాల సమ్మిరెడ్డి, అల్ల శ్రీనివాస్ రెడ్డి, పల్లాల నరసింహా రెడ్డి, ముద్దమల్ల రమేష్, వెయ్యిగల తిరుపతి, పరిపాటి రమణా రెడ్డి, చింతకుంట వెంకట రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాజిరెడ్డి, రమణా రెడ్డి, సుధాకర్, మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పల్లె కుమార్, తుంగని శ్రీనివాస్, వేల్పుల సదస్సు, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన బిజేపి కార్యకర్తలు

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ గారి సమక్షంలో శుక్రవారం గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన బిజేపి కార్యకర్తలు ,యువకులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తిమ్మాపూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గారు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# సరస్వతి అలంకరణలో దుర్గమాత దర్శనం

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామం లో దుర్గ శరన్నరాత్రోత్స వాల్లో భాగంగా శుక్రవారం సరస్వతి అలం కరణలో దుర్గ మాత భక్తులకు దర్శన మిచ్చారు. దుర్గమాత సన్నిధానంలో పురోహితుడు పిల్లలకు అక్షరాభ్యాసం చేయిం చారు. అలాగే సాయంత్రం అమ్మవారికి ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవాని దీక్షపరులు, మాతలు,పిల్లలు,మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

# వికాస్ డిగ్రీ కాలేజి అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః**



తెలంగాణ అచార సాంప్రదాయలకు ప్రతిక మన అడబిడ్డల అత్మగౌరవానికి గుర్తుగా బతుకమ్మ పండుగ పూల వేడుక అని సెస్ డైరెక్టర్ రమాదేవి అన్నారు. శుక్రవారం సాయంత్రం వికాస్ డిగ్రి కాలేజి ప్రిన్సిపల్ దిడ్డి శ్రీనివాస్ అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బతుకమ్మ కానుకగా బతుకమ్మ చీరాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అద్యాపాకులు పాల్గొన్నారు .

# నూజీవీడు విత్తనాలపై క్షేత్రస్థాయిలో ప్రదర్శన

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**




నూజివీడు కంపెనీ నుండి నవనీత్ బిజే సెకండ్ నూతన పత్తి వంగడం అందుబాటులోకి వచ్చిందని ఈ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కంపెనీ ఏఎన్ఎం నీల రాజు అన్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి లో పెల్లి రాజేందర్,పత్తి చేనులో నవనీత్ బిజీ సెకండ్ పత్తి వంగడం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నవనీత్ పత్తి వంగడం రోగ నిరోధక శక్తి ఉండి రసం పిల్చే పురుగుల బారిన పడకుండా ఉంటుందా అన్నారు. పెద్ద కాయలతో రైతులకు అధిక దిగుబడి వచ్చి రైతులను ఆర్థికంగా బలోపేతం కావడానికి తోడ్పాటును అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో రైతులు కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ డీలర్లు ఎంప్లాయ్ తుండ్ల సంపత్‌లు పాల్గొన్నారు.

# భక్తుడు పొగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**మల్యాల, ప్రభాత వార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి దర్శనానికి విచ్చేసిన ఓ భక్తుడు తన సెల్ ఫోన్ ను ఎక్కడో పొగొట్టుకోగా వెంటనే భక్తుడు అవుట్ పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కి సమాచారం అందించారు. ఈ మేరకు ఏఎస్ఐ సదరు సెల్ ఫోన్ కోసం సిబ్బందితో అప్రమత్తం చేయగా ఓ భక్తురాలికి దొరికిందని తెలియగానే ఆమె వెంటనే ఆ సెల్ ఫోన్ ను తిరిగి ఇచ్చేశారు. ఈ మేరకు సాయి చరణ్ అనే భక్తుని కి సెల్ ఫోన్ అందజేసినట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు

# బిఆర్ఎస్ పార్టీ సెంచరీ .. కేసిఆర్ హైట్రిక్ సిఎం

**- కాంగ్రెస్ రన్ ఔట్.. బిజెపి డకౌట్ - హుజురాబాద్ అభ్యర్థి, ఐపిఎల్ క్రీడాకారుడు కౌశిక్‌రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారతదేశంలోని 29 రాష్ట్రాలలో ఎక్కడ స్వాతంత్ర్య చరిత్రలో ఏ పాలక ప్రభుత్వాలు అమలు చేయనటువంటి పేదల సంక్షేమ పథకాలను 10 సంవత్సరాల కాలంలో చిత్తశుద్ధితో అమలు చేసి, కేంద్ర ప్రభుత్వంతో అన్ని రంగాలలో ప్రశంసలు అందుకున్న బిఆర్ఎస్ కేసిఆర్ ప్రభుత్వం.. రేపు జరగబోతున్న అసెంబ్లీ సాధారణ శాసనసభ ఎన్నికలలో ఎవరు ఊహించలేని విధంగా బిఆర్ఎస్ పార్టీ సెంచరీ పూర్తి చేసి కేసిఆర్ మూడోవ సారి హైట్రిక్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి గెలిచేంత సీన్ లేదని, 58 సంవత్సరాలు పరిపాలించింది అనాడు కాంగ్రెస్ పార్టేనని, ఆనాడు ప్రజలపై లేని సంక్షేమ పథకాల చిత్తశుద్ధి ఇప్పుడు ఎక్కడిదని ఆ పార్టీ రాష్ట్రంలో రన్ ఔట్ అవుతుందని, భారతీయ జనతా పార్టీకి రాష్ట్రంలో 119మంది అభ్యర్థులే లేరని అలాంటి పార్టీ అధికారం కోసం పగటికలలు కంటున్నదని, బిజెపి పార్టీ నవంబర్ 30న డకౌట్ అవుతున్నదని, ఐపిఎల్ క్రీడాకారుడు, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు. శుక్రవారం సాయంత్రం హుజురాబాద్ సిటిసెంట్రల్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డిలు హజరుకాగా, కౌశిక్‌రెడ్డి ప్రభుత్వ పనితీరుపై, ప్రతిపక్ష పార్టీల అరోపణలపై వాడివేడిగా మాట్లాడారు. తొలుత నియోజకవర్గ అడపడచులకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. 10సంవత్సరాల కాలంలో వేలాది కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి కేసిఆర్, హుజురాబాద్ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, సంక్షేమానికి ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పథకం హుజురాబాద్ నుండి ప్రారంభించిన విషయం కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. 2021 ఉప ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనివార్య కారణాల వల్ల గెలువకపోయిన తాను కేసిఆర్ సహకారంతో 300కోట్ల రూపాయలతో రెండు మున్సిపాలిటీలు, 106 గ్రామపంచాయితీలలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన విషయం కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళితుల సంక్షేమమే ధ్యేయంగా భావించిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలో హుజురాబాద్ నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని, వందశాతం దళితబంధు పూర్తి చేసి, మిగతా 118 నియోజకవర్గాలలో, నియోజకవర్గానికి 1500 యూనిట్లను కేటాయించినట్లు కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. హైద్రాబాద్ మహానగరంలో అతిపెద్ద అంబేద్కర్ మహా విగ్రహం నిర్మించి, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన అంబేద్కరిస్టు కేసిఆర్ అని కౌశిక్‌రెడ్డి కొనియాడారు. రాష్ట్రంలో 24గంటలు ఉచిత కరెంట్‌తో పాటు, ఎన్నో సంక్షేమ పథకాలను పలు రకాల పెన్షన్లు ప్రవేశపెట్టి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తి. కేసిఆర్ అంటేనే.. పెన్షన్లు, పెన్షన్లు అంటేనే తెలంగాణ.. అని, దేశంలో ముద్రపడిందన్నారు. రేపు కేసిఆర్ భీమా కుటుంబానికి ధీమా.. సంక్షేమ పథకం 93 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరబోతున్నదన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 15లక్షల వరకు ఉచిత భీమా వైద్య సౌకర్య ప్రభుత్వ కల్పించబోతున్నట్లు కౌశిక్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం బిఆర్ఎస్ పార్టీ గెలిచి, హైట్రిక్ ముఖ్యమంత్రిగా సిఎం అధికారం చేపట్టబోతన్నారని, అక్కడ సిఎం కేసిఆర్‌గా ఉన్నప్పుడు ఇక్కడ హుజురాబాద్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి శాసనసభ్యునిగా ఉంటే ఇక్కడ జరిగే అభివృద్ధి పనులు ఎలా ఉంటాయో.. నియోజకవర్గ ప్రజలు పెద్ద మనస్సుతో ఆలోచించాలని, చేతులెత్తి దండం పెట్టి ప్రార్థించారు. తాను ఇచ్చిన ఏ ఒక్క హామీని తూచ తప్పనని, నేను ఇచ్చే ప్రతి హామీ కరపత్రాలలో ముద్రించి, మీ ఇంటి ఇంటికి సరఫరా చేస్తున్నానని, ఆ కరపత్రం దాచిపెట్టి ఐదేండ్ల తర్వాత ఏ ఒక్క పనిచేయక పోయిన హుజురాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాస్తానని కౌశిక్‌రెడ్డి శపతం చేసారు. కమలాపూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగాను, ఉప్పల్, శనిగరం, వావిలాల, చల్లూర్ మేజర్ గ్రామపంచాయితీలను మండలాలుగా చేసే బాధ్యత తనదని ఆయన గుర్తు చేసారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాపై కొంత మంది ప్రతిపక్ష నేతలు చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని నమ్మవద్దని, ఎమ్మెల్యేగా ఒక్కసారి నన్ను ఆశీర్వాదించండి అంటూ శిరస్సు వంచి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు తక్కల్లపల్లి సత్య నారయణ రావు, దొంత రమేష్, కొలిపాక శ్రీనివాస్, పోల్నేని సత్యనారయణ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, జెఎసి నేత హన్మంతుగౌడ్, చంద గాంధీ, పంజాల తిరుపతి, రమేష్‌గౌడ్, ఎం. సుశీలతో పాటు పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నేతలు పలువురు పాల్గొన్నారు.

## మీ కోసం కష్టపడే నన్ను ఆదరించి ఆశీర్వదించండి .. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ప్రజా సంక్షేమం అభివృద్ధే నా ధ్యేయంగా పనిచేసి చూపిస్తానని నన్ను ఆదరించి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 5, 6, 17, 18, 19, 20వ వార్డులలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని, రైతులకు 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు మొదలగు పథకాలతో పాటు ఒక లక్ష వరకు రైతు రుణమాఫీ, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. నా కష్టాన్ని గుర్తుంచుకోవాలని, నన్ను గెలిపిస్తే మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. అన్ని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేయడమే నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు పిట్టల శ్వేత రమేష్, నాయకులు శ్రీపతి నరేష్ గౌడ్, దేశిని రాధ సదానందం, బొద్దుల అరుణ రవీందర్, జుగురు సదానందం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీకి ఘన స్వాగతం పలికిన జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త:** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు రాహుల్‌గాంధీ తెలంగాణ విజయయాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కేంద్రానికి రోడ్‌షోలో రాగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ఆయనకు స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మొదటి సారి కోరుట్లకు వచ్చిన రాహుల్‌గాంధీని ఘనంగా సన్మానించారు. పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్కతో పాటూ రాష్ట్ర నలుమూలల నుండి కోరుట్ల నియోజకవర్గానికి విచే చ్చసిన నాయకులకు స్థానిక ముక్కాస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భోజన విరామ సమయంలో రాహుల్‌గాంధీతో షుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడగా అధికారంలోకి రాగానే మూడు నెలల్లోనే ఏర్పాట్లు చేద్దామని, గల్ఫ్ బాధితులకు ప్రత్యేక కార్యచరణ రూపొందిద్దామని, పసుపు బోర్డు ఏర్పాటు చేసి మద్దతు ప్రకటిస్తామని తెలిపినట్లు నర్సింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు రాజం, నయీం, జలపతిరెడ్డి, లింగారెడ్డి, హఫీజ్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.





## మంథనిలో బిజెపి గెలుపును ఎవ్వరు ఆపలేరు



**- కర్నాటక ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్**

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గం నుండి బిజెపి గెలుపును ఏపార్టీ అడ్డుకోలేదని కర్నాటక ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మంథనిలో బిజెపి కార్యకర్తల సమావేశంలో బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో బిజెపి గెలుపు బాటలో ఉందని ఇక్కడ కార్యకర్తలు మరింత కృషిచేయాలన్నారు. గతంలో కన్నా మంథనిలో బిజెపి మరింత బలపడిందన్నారు. ఇక్కడి ప్రజలు అసమర్థ కాంగ్రెస్ అవినీతి బిఆర్ఎస్‌ను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టుతున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. అవాస్‌యోజన, అయుష్మాన్‌భారత్, గ్రామీణ సడక్ యోజన, ఈ శ్రమ్ కార్డు, రైతువేదికలు మొదలైనవి అన్ని కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినవన్నారు. కరోనా సమయంలో ప్రజలకు టీకాలు, ఉచిత రేషన్ ఇస్తూ భరోసా కల్పిస్తుంది బిజెపి ప్రభుత్వమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్,నాయకులు కొండపాక సత్యప్రకాశ్, పోతరవేణ క్రాంతికుమార్, ఉడుముల విజయరెడ్డి,కోరబోయిన మల్లికార్జున్ పటేల్, బూడిద తిరుపతి పాల్గొన్నారు.

## రామగుండంలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

**- బిఆర్ఎస్ సమన్వయ కమిటీ మెంబర్ బుగ్గ రాములు, బిఆర్ఎస్‌పార్టీ ఉద్యమ నాయకుడు కమర్ బాక్త్ పార్టీకి గుడ్ బై**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని సమక్షంలో పార్టీలో చేరిక**

**- జెన్‌కో పవర్ ప్లాంట్ పునరుద్ధరణకు ప్రాణ త్యాగానికైనా సిద్ధం**

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పట్టణంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు బుగ్గ రాములుతోపాటు ఉద్యమ నాయకుడు కమర్ బాక్త్ బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. వీరితోపాటు మరో 200 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రామగుండం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి అయోధ్య సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో వీరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శుక్రవారం వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ రామగుండంలోని జెన్‌కో పవర్ ప్లాంట్ పునరుద్ధరణకు ప్రాణ త్యాగానికైనా తాను సిద్ధమని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన ప్రతీ ఒక్కరిని అక్కున చేర్చుకొని నా కంఠంలో ఊపిరి ఉన్నంత వరకు ప్రజా సేవ కోసమే నా ఈజీవితం అంకితమని తెలిపారు. మాంచెస్టర్ ఆఫ్ సిటీగా పేరుగాంచిన రామగుండంను గత పాలకుల ఆధ్వర్యంలో నేడు బొందల గడ్డగా మారిపోయిందని అన్నారు. మీకుటుంబ సభ్యునిగా, మీలో ఒక్కడిగా, మీ స్నేహితుడిగా, మీ అన్నగా, తమ్ముడిగా, కొడుకుగా ఒక్క అవకాశం ఇవ్వండని కోరుకుంటూ, గెలిపిస్తే అభివృద్ధంటే ఏంటో చేసి చూపిస్తానని అన్నారు. పార్టీలో చేరిన బుగ్గ రాములు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సామాన్య ప్రజానీకానికి సామాజిక న్యాయం జరుగుతుందనే ఆలోచనతో ఇన్నాళ్లు బిఆర్ఎస్ పార్టీకి సేవ చేశామని, పార్టీ చేస్తున్న మోసాలను సహించలేక ఈరోజు కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని, రామగుండంలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గెలుపు కోసం కృషి చేస్తామని, ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్‌ను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కొమురభూపతి, దేవ భారతి, దాసరి ఓదెలు, పెండ్యాల సత్యనారాయణ, నాగబోయిన చంద్రయ్య, సిరికొండ కోటి, శ్రీపతి తిరుపతి గౌడ్, సయ్యద్ ముజాహిద్, సిరివేరి మొగిలి, ఎల్లబోయిన ధర్మేందర్, సిద్ద శ్రావణ్, పూరేళ్ల ముఖేష్, తిప్పని అవినాష్, కంటి సంజీవ్, కంటే సందీప్, కంటి శంకరయ్య, భాను, కొంటె లక్ష్మయ్య, హరీష్, గాజుల సత్తయ్య, బైరి శ్రీనివాస్, ముద్దసాని భూమయ్య తదితరులున్నారు. కార్యక్రమంలో నాయకులు పాతపల్లి ఎల్లయ్య, సలీం బేగ్, శంకర్ నాయక్, ఇసంపల్లి అంజుల్, హరిప్రసాద్, మొహమ్మద్ నస్రీన్ బేగం, రాజా మొగిలి, రషీద్, యుసీన్, షకీల్, మోసీన్, ముంతాజ్, మొహమ్మద్ ఆరీఫ్, జబ్బార్ తదితరులున్నారు.

# శాస్త్రీయ అవగాహనతోనే ఎముకల పటిష్టత

- సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బంగారి స్వామి






**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** విద్యావంతుల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు తగిన శాస్త్రీయ అవగాహనను కలిగి ఉంటేనే ప్రజారోగ్యం దేశాభివృద్ధికి దోహదపడుతుందని రెనే ఆసుపత్రి అధినేత, సీనియర్ ఆర్థోపెడక్ సర్జన్ డాక్టర్ బంగారి స్వామి అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆస్టియోపోరెసిస్ లేదా బోలు ఎముకల వ్యాధి దినం సందర్భంగా రెనీ ఆసుపత్రి, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన డాక్టర్ బంగారి స్వామితో ముఖాముఖి కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, నగర పౌరులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పటిష్ట ఎములక ఆరోగ్య పరిరక్షణకు కావలసిన విటమిన్ డి పొందడానికి ప్రతిరోజు ఉషోదయాన సూర్య కిరణాలు పడేటట్లు ఎండలో అరగంట పాటు నడవడం, సూర్య నమస్కారాలు, యోగాసనాలు చేయడం మన జీవనశైలిలో భాగం చేసుకోవాలని సూచించారు. దీనికి తోడుగా 50 ఏండ్ల దాటిన వయోజనులు ఎముకల వ్యాధుల పట్ల తగు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పురుషుల కన్న మహిళలకు ఎముకల ఆరోగ్య సమస్యలు అధికంగా నమోదు అవుతున్నాయని తెలిపారు. ఆస్టియోఫోరెసిస్ వ్యాధి పలు కారణాలతో వస్తుందని సవివరంగా వివరించారు. వయోవృద్ధులు బాత్ రూంలో, తడిగా ఉన్న నేలపై నడవడంతో జారి పడడంతో వెన్నముక్క, తొంటి, చేతి మడిమల వద్ద ఫ్రాక్చర్లు జరుగుతాయని హెచ్చరించారు. సరైన పోషకాహారంతో పాటు పొగాకు, మద్యం లాంటి దురలవాట్లకు దూరంగా ఉన్నప్పుడే ఎముకల పటిష్టత, సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తాయని తెలిపారు. సమావేశంలో పలువురు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ బంగారి స్వామి సరళ బాషలో సమాదానాలును ఇచ్చి అందరి ప్రశంసలు పొందారు. లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి సమన్వయకర్తగా, మేకల్ అరవింద్‌రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా రెండవ ఉప గవర్నర్ సింహరాజు కోదండరామ్, రెనే ఆసుపత్రి డైయటీషియన్ స్ఫూర్తి, పీఆర్‌సీలు నర్సింగరావు, ఇనుగర్తి రమేష్, పిజెడ్‌సిలు, జెడ్‌సీలు పి.శ్రీహరిరెడ్డి, సీతారాంరెడ్డి, జగదీశ్వరాచారి, మేచినేని సత్యనారా యణరావు, మహేందర్, సంయుక్త కార్యదర్శి ఎల్లలా లక్ష్మారెడ్డి, జిల్లా మెంటర్ సింగమ రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాస్, కోటేశ్వర్, రామచంద్రం, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం శాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ బంగారి స్వామిని సముచితంగా సన్మానించారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు న్యాక్ 'ఏ' గ్రేడ్




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఈనెల 9, 10వ తేదీలలో సందర్శించిన న్యాక్ పీర్ టీమ్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఏ గ్రేడ్‌ను ప్రకటించింది. ఈ విషయాన్ని బెంగుళూరులోని న్యాక్ కార్యాలయం గురువారం రాత్రి కళాశాలకు మెయిల్ ద్వారా తెలియజేశారు. ఈ గ్రేడింగ్ ఈనెల 18న మొదలుకొని ఐదు సంవత్సరాల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది బాణాసంచా పేల్చి సంబురాలు చేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.శ్రీలక్ష్మి కేక్ కట్ చేసి సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాలకు ఏ గ్రేడ్ రావడంతో సహకరించిన కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలియజేశారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు, మేయర్ సునీల్‌రావుకు, కమీషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కమీషనర్‌కు, జెడికు, ఆర్‌జెడికు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ వచ్చినందుకు నగర మేయర్ వై.సునీల్‌రావు ప్రిన్సిపాల్‌ను, సిబ్బందిని అభినందించారు. సీసీఈ మాజీ కమీషనర్ నవీన్ మిట్టల్, ప్రస్తుత కమీషనర్ వాకాటి కరుణ, జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్, రీజినల్ జాయింట్ డైరెక్టర్ యాదగిరి, డిటి చారి, బాల భాస్కర్‌లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీలక్ష్మిని, కళాశాల సిబ్బబందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారందరికీ ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాలకు న్యాక్ ఏ గ్రేఏడ్ రావడానికి తమ వంతు కృషి చేసిన విద్యార్థినీలకు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, పాత్రికేయులకు, కళాశాల పరిసరాలు శుభ్ర పరచడంలో సహాయం చేసిన మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టా సంపత్‌కుమార్ రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డిఎస్ చక్రవర్తి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



**మానకొండూర్, ప్రభాతవార్త :** సదాశివపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బండి మల్లేశం, మరికొంతమంది శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో చేరారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీని నియమించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా సింగిరెడ్డి మల్లారెడ్డి, ఉపాధ్యడిగా యాళ్ల విజయేందర్‌రెడ్డి, గ్రామశాఖ యూత్ అధ్యక్షుడిగా ఏనుగు శ్రీకాంత్‌రెడ్డిలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రసమయి గెలుపుకోసం కృషిచేయాలి

- ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి



**మానకొండూర్, ప్రభాతవార్త :** మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలుపుకోసం బూతుస్థాయి కార్యకర్తలు కృషిచేయాలని ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు బిఆర్‌ఎస్ ఇంచార్జ్ ముద్దసాని ప్రదీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎడ్ల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ బూత్‌స్థాయి ఇంచార్జ్‌లను నియమించారు. ఈ కార్యక్రమానికి ఆయన గ్రామసర్పంచ్ తుమ్మల అర్చనభగవాన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. బూత్‌స్థాయి కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్‌ఎస్ పార్టీ గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం బీజేపీ కార్యకర్తలు ఎర్ర శ్రీకాంత్‌తో పాటు పలువురు యువకులు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. గ్రామశాఖ అధ్యక్షుడు సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్, సొసైటీ డైరెక్టర్ ఎర్ర మల్లయ్య, రాపాక రాజేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ అశోక్, మండల మహిళ ఉపాధ్యక్షురాలు కుకట్ల రమ, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ వీర్ల దిలీప్, అమ్ముల కుమారస్వామి, కొట్టె సతీష్, ఎడ్ల ఓంప్రకాష్, చుక్క కొండయ్య, కొట్టె రవీందర్, పెద్ది సాయికమల్, వీర్ల తిరుపతి, కొమ్మగల శ్రీనివాస్, రాపాక అశోక్, రాపాక కొండయ్య, రాపాక రమణయ్య, గుండేటి తిరుపతి, కాలువ మహేందర్, చుక్క తిరుపతి, నగునూరి సంపత్, చుక్క రాజు, తిరుపతి, రవీందర్, సాగర్, రవీందర్, మల్లయ్య, ఆదిరెడ్డి, మహేందర్, రమేష్, రాజమల్లు, మల్లేశం, రవి, రవీందర్, శ్రీనివాస్, రాజు,సంతోష్, శ్రీనివాస్, లక్ష్మణ్, అశోక్, సంపత్, అనిల్, రాజు, శ్రీకాంత్, ఓదెలు, మధునయ్య, ఎండి.ముబారక్, శేఖర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



### సరస్వతీ అలంకరణలో హంసవాహనంపై

# దుర్గభవానీ అమ్మవారు



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** కరీంనగర్ మండల నుగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో దుర్గామాత నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఐదవరోజైన శుక్రవారం అమ్మవారు సరస్వతీ అలంకరణలో హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు పవన కృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. చతుష ష్ట్యుపచార పూజ, చండీహోమం, కుంకుమ పూజలు, కన్యాసువాసినీ పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మన్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దోచుకుంటున్న కల్వకుంట్ల కుటుంబం

- కాగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరు - బీజేపీ పార్లమెంట్ ఇంచార్జ్ అల్జాపూరి శ్రీనివాస్



**మానకొండూర్, ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ రోష్ట్రం అమరవీరుల త్యాగంతో కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ముఖ్యంత్రి కేసీఆర్ కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని బీజేపీ నాయకుడుఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ అల్జాపూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలో ఓఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ ఎన్నికల సన్నాహ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ ఇంచార్జ్ అల్జాపూరి శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఇంచార్జ్ అల్జాపూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంకుశ పాలన వల్ల నిరుద్యోగులు, రైతులు, దళితులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే యువతకు ఉద్యోగాలు నిధులు నియామకాలతో పాటు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రజలు ఒక్కతాటిపై ఉధ్యమించి తెచ్చుకున్న తెలంగాణను ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల ఆశయాలను తుంగలో తొక్కారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలను మోసంచేసిన బిఆర్‌ఎస్ పార్టీని ప్రజలు బొందపెట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపిస్తే మళ్లీ బిఆర్‌ఎస్ పార్టీలోకి వెళ్తారని అలాంటి పార్టీ నేతలకు ఎటువంటి పరిస్థితుల్లో ఓట్లు వేయవద్దని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. డాక్టర్ యాక్టర్లము కాదని, ప్రజలకోసం పనిచేసే పొలిటకల్ నాయకుడని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆరెపల్లి కోరారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అభివృద్ధిపై చర్చకు సవాల్ విసిరారు. నియోజకవర్గంలో దళితబంధు ఎంతమందికి అమలు చేశారో చెప్పాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి, రంగు భాస్కరచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధులు అలివేలు సమ్మిరెడ్డి, బొంతల కాళ్యాణ్‌చంద్ర, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, మానకొండూర్ తిమ్మాపూర్, గన్నేరువరం మండల పార్టీల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, సుగుర్తి జగదీశ్వరచారి, శంకర్, తిమ్మాపూర్ మాజీ జడ్పీటీసీ జోగిరెడ్డి, రాములు, మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# దసరా దావత్‌కు.. ఫుల్ భరోసా..

**మూడు పార్టీలు పోటాపోటీ..**
**రైలు, బస్సు టికెట్ల రిజర్వేషన్లు..**
**మటన్, చికెన్, మద్యానికి ఫుల్ ఆడార్లు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కలిసొచ్చే కాలం వస్తే.. నడిచే పిల్లలు వస్తారని మన పెద్దలు అంటుంటారు.. అలాంటిదే ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజానికానికి సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినాలను కలుపుకుని ఎన్నికల ముందు రావడంతో పలు రాజకీయ పార్టీల నేతలు ముఖ్యంగా వారి ముఖ్య అనుచరులు గ్రామాలలో ఆది, సోమవారాలలో అన్ని వర్గాల ప్రజలకు దసరా దావత్‌కు మేమున్నాం.. మేము మీ కుటుంబ సభ్యులమే.. ఇంటికి మటన్ వస్తది.. చికెన్ వస్తది.. మందు కూడా వస్తది.. అంటూ ఫుల్ భరోసా ఇస్తున్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో మూడు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరికి వారే కుడి కన్నుది.. ఎడమ కన్నుకు తెలవకుండా.. ఎడమ కన్నుది.. కుడి కన్నుకు తెలియకుండా ఆ నేతల అంతరంగిక నమ్మకమైన వ్యక్తులతో గత రెండు మూడు రోజులుగా ఆయా మండలాలు, గ్రామాల పరిధిలో కుల సంఘాల వివరాలు, మహిళ సంఘాల వివరాలు, యూత్, వాకర్స్, గ్రామంలోని ముఖ్యుల పేర్లను సేకరిస్తున్నారు. మరికొన్ని గ్రామాలలో అవ్వ.. అయ్య.. అన్న.. మేమున్నాం.. మేము మీ కుటుంబ సభ్యులమే.. పండుగొళ్లే అడ్డగొలు ఖర్చు పెట్టుకొకుర్రి.. మన ఇంటికి ఇంత మటన్.. ఇంత మందు.. వస్తది.. భరోసాగా ఉండండి అంటూ హామీలు ఇచ్చేస్తున్నారు. కొన్ని గ్రామాలకు సంబంధించి మటన్ కోసే వాళ్ల దగ్గర, చికెన్ సెంటర్‌ల దగ్గర మాకు ఇంత మొత్తంలో ఇన్ని క్వింటాళ్ల మటన్, ఇన్ని క్వింటాళ్ల చికెన్ కావాలంటూ భయానాలు ఇచ్చేస్తున్నారు. గ్రామాలలో పెద్ద సంఖ్యలో ఉండే కుటుంబాల వారు, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలలో ఉండే వారు సొంత గ్రామానికి పండుగపూట రావడానికి ఆయా రాజకీయ పార్టీల నేతలు వారి సొంత డబ్బు ఖర్చు పెట్టి రైలు టికెట్లు, బస్సు టికెట్లను రిజర్వేషన్లు చేస్తున్నారు. దీనితో దసరాతో పాటు, ఎన్నికల జోష్ దసరా తర్వాత గ్రామాలలో ఊపందుకోనుంది. రాజకీయ పార్టీల తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు సద్దుల బతుకమ్మ, దసరా ఖర్చులు అభ్యర్థులకు పెనం మీద నుండి పొయ్యిలో పడిపోయిన చందనంగా మారిపోయింది. అయినప్పటికి ఓట్ల సంపదనే లక్ష్యంగా రాజకీయ పార్టీల నేతలు ఇచ్చుడు కాడా.. పుచ్చుడు కాడా.. ఎక్కడ కూడా ఒక్క అడుగు వేనేకేయడం లేదు.. బ్రాండి షాపుల యాజమాన్యం వద్ద పెద్ద మొత్తంలో క్వటర్ బాటిళ్లు, ఆఫ్ బాటిళ్లు, పెద్ద వాళ్ల కోసం జర బ్రాండ్ ఉన్న ఫుల్ బాటిళ్లు ఇప్పటికే కొనుగోలు చేసినట్లు బ్రాండి షాపు యాజమాన్యాల ద్వారా తెలిసింది. ఏదిఎమైనప్పటికి అసెంబ్లీ ఎన్నికలు ఓటర్ల పాలిట వరంగా మారిపోయిందని మేధావి వర్గాలు వాపోతున్నారు. దసరా ఉత్సవాల్లో ఎక్కడ గొడవలు జరిగిన రాజకీయ పార్టీ నేతలే బాధ్యత వహించవల్సి వస్తుందని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

జమ్మికుంట, ప్రభాత వార్త:



రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కసబోజుల వెంకన్న అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలోని కసుబోజుల వెంకన్న స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ హైదరాబాద్ తుక్కుగూడా బహిరంగ సభలో ప్రకటించిన మ్యానిఫేస్టోను బారాస కాపీ కొట్టి మ్యానిఫెస్టోను ప్రకటించిందని అన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యర్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం, చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి. సలీం పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతుల శ్రీనివాస్, పందిళ్ళ శంకర్, చిలువేరు రాజమౌళి, కొత్తూరి సాగర్, గొట్టే ప్రభుదాస్, మడిపల్లి అశోక్, గుర్రపు మురళి, వెనిశెట్టి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ

**పాడి శాలిని రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి సతీమణి పాడి శాలిని రెడ్డి గాంధీ చౌరస్తాలో వివిధ గ్రామాల నుండి వచ్చి పూల వ్యాపారం చేస్తున్న వ్యాపారుల వద్ద ఆమె తిరోక్క పూలు, రంగులు కొనుగోలు చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయానికి సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. పూలను పూజించే సంస్కృతి సాంప్రదాయం ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని అన్నారు. ప్రజలందరూ కూడా ఆ దుర్గామాత ఆశీస్సులతో సద్దుల బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. చిరు వ్యాపారుల వద్ద పూలు కొనుగోలు చేయడం తనకు చాలా ఆనందంగా ఉందని, నన్ను ఆదరించి అభిమానిస్తున్న మీ అందరికి ధన్యవాదములు తెలిపారు. నాపై మీరు చూపుతున్న అభిమానాన్ని ఎన్నటికి మర్చిపోలేనని పేర్కొన్నారు. చౌరస్తా చుట్టూ కలియ తిరుగుతూ అందరి వద్ద రకరకాల పూలు, రంగులు కొనుగోలు చేసి వారితో సరదాగా మాట్లాడుతూ చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు కదిలారు. పాడి శాలిని రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, జమ్మికుంట కౌన్సిలర్లు పొనగంటి విజయ లక్ష్మి, మల్లయ్య, కల్వల దీప్తి, మద్ది లావణ్య సంపత్, గాజుల భాస్కర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లు చేయించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు పూర్తి చేసుకున్న మహిళలు బతుకమ్మ నిమజ్జనం చేసే ప్రదేశాన్ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు దగ్గరుండి ఏర్పాట్లు పనులు చేయించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సద్దుల బతుకమ్మ రోజు ఆడపడుచులు బతుకమ్మ పండుగ ఆటపాటలతో పండుగ వేడుకలు ముగించుకుని బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేయడం కోసం ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆబాది జమ్మికుంట రోడ్‌లో గల బతుకమ్మ ఘాట్ ను దగ్గరుండి పనులు పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పిట్టల శ్వేత రమేష్, ఆర్ఐ సంతోష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

కమలాపూర్, ప్రభాత వార్త:



వచ్చే శీతకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మాదిగల విశ్వరూప రథయాత్రను జిల్లాలోని అన్ని గ్రామాల నుండి మాదిగలు వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సిల వర్గీకరణ బిల్లును శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడం కోసం మందకృష్ణ మాదిగల విశ్వరూప రథ యాత్ర చేస్తున్నారని అన్నారు. ఈనెల 24న రథయాత్ర హన్మకొండ జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా జిల్లాలో ఉన్న ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు అధిక సంఖ్యలో వచ్చి మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికి అనంతరం జరుగు జిల్లా సన్నాహక మహాసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్, ఎమ్మెస్పి జిల్లా కన్వీనర్ గంగరపు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్, ఎమ్మెస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు నద్దునూరి ప్రసాద్, నద్దునూరి కిరణ్, ఈసంపల్లి స్వామి, పోడేటి రవీందర్, రమేష్, శ్రీను, రాకేష్, కుమార్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపిడివో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల పంచాయతీ అధికారి జి. విమల మండలంలోని పంగిడిపల్లి, గోపాల్‌పూర్, ఉప్పల్, గూనిపర్తి గ్రామాల్లో నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణంతో పాటు వివిధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు అన్ని గ్రామపంచాయతీలలో ఉన్న నర్సరీలను పరిశుభ్రం చేసి ఆ నర్సరీలో ఉన్నటువంటి మొక్కలను ఎత్తుల ప్రకారం ఒక క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయాలని సూచించారు. అదే విధంగా ప్రతి గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని శుభ్రం చేసి ఆ గ్రామ ప్రజలు ఉపయోగించే విధంగా చూడాలని, హరితహారం కింద నాటిన మొక్కలకు ప్రతిరోజు నీటిని పోయాలని, గ్రామంలో ఉన్న రోడ్లను, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, ఉపాధీ హామీ కూలీలకు ప్రతిరోజు పని కల్పించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి రాజకీయ పార్టీల వాల్ పోస్టర్లు, వాల్ పెయింటింగ్ లన్ని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాబు, ఎంపివో విమల, ఏపివో రమేష్, ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో దసరా జోష్

- 42వేల మంది ఉద్యోగులకు 711 కోట్ల లాభాల వాటా పంపిణీ
- ఆనందోత్సహాలలో తేలియాడుతున్న కుటుంబాలు



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో దసరా జోష్ పెరిగింది. ఇప్పటికే చెల్లించాల్సిన లాభాల వాటా కార్మికులకు దసరా పండుగ సందర్భంగా చెల్లించడంతో కార్మికులకు మరింత రాబడి పండుగ ముందు పెరగడం చర్చనీయాంశంగా తయారైంది. సింగరేణి సంస్థ 2022-23వ వార్షిక సంవత్సరానికి సాధించిన లాభాలలో 32శాతం కార్మికులకు చెల్లించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించడంతో ఈ చెల్లిటంపులు జరుగుతుంది. దాదాపుగా సింగరేణిలో ప్రస్తుత ఇప్పుడు పొందుతున్న వాటా 711 కోట్ల రూపాయలు. ఈ మొత్తం కంపెనీ అధికారులు, కార్మికులం దరికీ బొగ్గు ఉత్పత్తిలో వారి వారి భాగస్వామ్యాన్ని పట్టి వారికి ఈ లాభాల వాటా పంపిణీ చేస్తారు. అయితే ఈ వాటిలో ప్రతీ ఒక్కరికి వాటా వస్తుంది. కార్మికులకు కనీసం 1.5లక్షల రూపాయల వరకు వస్తుందని అంఛనా వేస్తున్నారు. ఈ లాభాల వాటా చెల్లింపు జరిగిన కొద్ది సమయంలో దసరా పండుగ అడ్వాన్స్ ప్రతీ కార్మికునికి 50వేల రూపాయలు చెల్లిస్తారు. మొత్తం మీద సింగరేణి కార్మికులకు దసరా ఈ సారి జోష్‌తోపాటు మంచి మత్తుగా కూడా ఎక్కి ఉంది. దసరా సరదా, ఆనందంగా జరిగే అవకాశాలు ఉన్నాయి.

## అకాడ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని హనుమాన్‌నగర్‌లో సుమారు 40 సంవత్సరాల నుంచి ప్రతీ సం వత్సరం దసరా ముందుగా జై భారత్ హనుమాన్ అకాడ ఉచిత శిక్షణ శిబిరాన్ని వస్తాద్ మచ్చ శంకర్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభోత్స వాన్ని గురువారం రాత్రి చేపట్టగా, ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి విద్యార్థినీ, వి ద్యార్థులకు, యువకులకు అకాడ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న పారిశ్రామిక ప్రాంతంలో మచ్చ శంకర్ ఎంతో మందికి ఉచితంగా శిక్షణ అందించారని, అదేవిధంగా దసరా సీజన్ కాకుండా ఈ శిక్షణ నిరంతర ప్రక్రియగా శిక్షణ ఇచ్చి చాలా మంది ఆరోగ్యాలు కాపాడాలని, ఇలాంటి శిక్షణ నేర్చుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, 28వ డివిజన్ కార్పొరేటర్ పులేందర్, మారుతి సమ్మయ్య, సమ్మయ్య, శ్రీనివాస్, విశ్వాస్, నవీన్, ప్రశాంత్, శిరీష, స్వప్న, సుభద్ర, శ్రీనివాస్, 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



దుర్గామాత ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వేడుకున్నారు. స్వతంత్ర చౌక్‌లో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను, అమ్మ దళం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులు రామగుండం ప్రజలపై ఉండాలని వేడుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యైటింక్లయిన్‌కాలనీ బిసి సెల్ అధ్యక్షునిగా మేరుగు రాజేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ యైటింక్లయిన్‌కాలనీ బిసి సెల్ అధ్యక్షునిగా మేరుగు రాజేశం నియామకం అయ్యారు. ఈ మేరకు ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయనను నియమిస్తూ శుక్రవారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్‌బాబుకు, నియమించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం కెసిఆర్ పాలన దేశానికే ఆదర్శం



- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్ పాలన దేశానికే ఆదర్శమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం ఎల్కలపల్లి గేట్‌కు చెందిన ఆడేపు శంకర్ బిఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, దేశంలో ఏ రాష్ట్రంలో లేవని అన్నారు. సిఎం కెసిఆర్ పాలన సంక్షేమానికి ఆకర్షితులయ్యే బిఆర్‌ఎస్‌పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కెంగర్ల మల్లయ్య, పల్లె శ్రీనివాస్ యాదవ్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## ఐఎన్‌టియుసి ఆర్జీ 2 ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఐఎన్‌టియుసి ఆర్జీ 2 ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. స్థానిక జనక్ భవన్‌లో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆర్జీ 2 యూనియన్ ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డిని నియమిస్తూ నియామకపు ఉత్తర్వులను శుక్రవారం అందజేశారు. ఆర్జీ 2 ఏరియాలో సింగరేణి కార్మికులకు అండగా ఉంటూ, ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడాలని ఈ సందర్భంగా ఆయనకు సూచించారు. తనను నియమించినందుకు ఈ సందర్భంగా జనక్ ప్రసాద్‌కు కొత్త సత్యనారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహా రెడ్డి, ధర్మపురి, పూసాల తిరుపతి, సదానందం, వికాస్ కుమార్ యాదవ్, బర్ల మనోహర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాలెం మధు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మాజీ ఎమ్మెల్యే మాలెం మల్లేష్ కుమారుడు, ఆమ్ ఆద్మీ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ కన్వీనర్ మాలెం మధు కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు పాతపల్లి రవి యాదవ్‌తోపాటు పలువురున్నారు. ఇస్సంపేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బరిపటి సాంబయ్య, చుక్కయ్య, బరిపాటి కిషన్, బరిపాటి రవి, బియ్యాల కొండపాటి, శ్రావణ్, చంద్రమోహన్, కందుల లడ్డూ, నలువల రవి, బియ్యాల మల్లేష్ తదితరులున్నారు.

## కన్నుల పండుగగా బతుకమ్మ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో బతుకమ్మ సంబురాలను శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న మహిళా సిబ్బంది, మెప్మా సిబ్బంది రంగు రంగుల పూలతో బతుకమ్మ పేర్చి కార్పొరేషన్ ప్రధాన ద్వారం ముందు ఏర్పాటు చేశారు. సాయంత్రం బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలను కన్నుల పండుగగా జరుపుకున్నారు.

# మరోసారి అవకాశంఇస్తే రెట్టింపు స్థాయిలో అబివృద్ది

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

రామడుగు ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని ప్రతి ఇంటిముందు జరిగిన అభివృద్ధిని చూసి తనకు మరోసారి అవకాశామిస్తే రెట్టింపు స్థాయిలో అభివృద్ది చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేదిర, దేశరాజుపల్లి, కొక్కెర కుంట, వన్నారం గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కరెంటు కోతలు లేకుండా అందిస్తుందన్నారు. ఆడ బిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, ఎంపిటిసి సభ్యుడు పంచ మహేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, సర్పంచ్‌లు ఎంపిటిసిలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్య ఫించన్ మార్పుపై విచారణ

రామడుగు ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదకు మంజూరు చేస్తున్న వృద్ధాప్య ఫించన్‌ను అధికారులు మరోవ్యక్తికి మార్పు చేయడం పట్ల బాదితుడు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో డిఆర్‌డిఏ జిల్లా అధికారి లెంకల రాధ మండలంలోని వెదిర గ్రామ పంచాయితి కార్యాలయంలో శుక్రవారం విచారణ చేశారు. పూర్తి వివరాల మేరకు వెదిర గ్రామానికిచెందిన వంగల మల్లారెడ్డికి గత ఏడాది సెప్టెంబర్ మాసంలో రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య ఫించను మంజూరు చేసింది. ఈ మేరకు ప్రతినెల వంగళమల్లారెడ్డికి చెందిన బ్యాంక్ ఖాతాలో వృద్ధాప్య ఫించన్ జమ అవుతుంది. ఈ ఏడాది మే మాసం నుండి వృద్ధాప్య ఫించను తన ఖాతాలో జమ కాకపోవడంతో తన ఫించన్ రాకపోవడంపై ఆందోళన చెందిన బాదితుడు మండల అధికారులను కలిసిఅడుగగా మరో వ్యక్తికి ఫించన్ డబ్బులు అతని ఖాతాలో జమ అవు తున్నట్లు గుర్తించారు. దీంతో బాదితుడు మల్లారెడ్డి తన పెన్షన్ అక్రమంగా తొలగించి మరో వ్యక్తికి అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డిఆర్‌డిఏ



అధికారులను ఆదేశించడంతో శుక్రవారం ప్రత్యేక అధికారి విచారణ చేశారు. కాగా సంఘటనపై పూర్తి స్థాయి నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు అందజేస్తామని విచారణ అధికారి తెలిపారు.

# యాదవుల ఐక్యతను చాటాలి

చొప్పదండి ప్రభాతవార్త:



జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు సత్యం యాదవ్ యాదవులు సంఘటితపై ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు నగరపు సత్యనారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల యాదవ మహాసభ సర్వసభ్య సమావేశం నియోజకవర్గ కేంద్రం చొప్పదండిలో నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అథితిగా హజరైన సత్యనారాయణ మాట్లాడుతూ మనం సంఘటితమై ఒక్కటిగా ఉన్నప్పుడే మన హక్కులను మనం కాపాడుకోవడానికి అవకాశం ఉంటుందని అందుకోసం యాదవు లంతా ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సామాజికంగా ఆర్థికంగా రాజకీ యంగా ఎదుగుదల కోసం ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా ముందుకు సాగాలని ఆయన కోరారు. ప్రతి గ్రామంలో యాదవులు ఐక్యంగా ఉండి రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటిపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తక్కువ రాబల్యం ఉన్నవారు నేడు పదవుల్లో కొనసాగుతున్నారని మన బలం ఎక్కువ ఉన్నప్పటికి మనం రాజకీయ పదవులను పొందడం లేదని అందుకోసం మనమంతా ఐక్యంగా ఉండి ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇలా యాదవ సంఘం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ 10 లక్షల రూపాయలను ప్రకటించారు. రానున్న రోజుల్లో మరో 30 లక్షల వరకు నిదులను సమకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు వెంసాని రవీందర్ యాదవ్, మండల అధ్యక్షులు రాపెల్లి ఐలయ్య యాదవ్, సాంబయ్యపల్లి ఉపసర్పంచ్ కాల్వ రమ్య అనిల్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ యువరాజ్ యాదవ్, పానుగంటి ఆగయ్య యాదవ్, వేల్పుల మల్లయ్య యాదవ్, దాడి సదయ్య, పంబాల శ్రీనివాస్ యాదవ్, సంకరి మోహన్, సందవేని సతీష్, ఆవుల రాజయ్య, తంగెళ్ల రాజయ్య యాదవ్, తంగెళ్ల కొమురయ్య యాదవ్, యంసాని మల్లేశ్ యాదవ్, మారం సతీష్ యాదవ్ తోపాటు మండల యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం జ్ఞాన సరస్వతి మాత మూల నక్షత్రం రోజున మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి సంప్రదాయ బద్దంగా అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ మేరకు జ్ఞాన సరస్వతి లక్ష్మి, లలితాదేవిలకు పట్టు వస్త్రాలను అందించారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారికి పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి మూల నక్షత్రం ఉన్నందున జ్ఞాన సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు వారి పిల్లలకు అక్షర శ్రీకారం చుట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమారులు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పట్టు వస్త్రాలను సమర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# గూడూరులో మహా అన్నదానం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో బస్టాండ్ కూడలీ వద్ద కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతిష్టాపన చేసిన దుర్గామాత, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గ యూత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గామాత మండపం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ సర్పంచ్ అంకతి సాంబయ్య, ఎంపిటిసి లక్ష్మి రవీందర్, యూత్ అధ్యక్షులు నరిగే రాజు, ఉపాధ్యక్షులు పాత అనిల్, కోశాధికారి భయగాని సుమంత్, ప్రధాన కార్యదర్శి కొండపాక మనీష్, సభ్యులు, గ్రామ పాలకవర్గం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## బతుకమ్మ ఘాటు పరిశీలన

చొప్పదండి ప్రభాతవార్త:



బతుకమ్మ ఘాటును జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు పరిశీలించారు. ఈ మేరకు చొప్పదండి మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు లో గల బ్రాహ్మణకుంట బతుకమ్మ ఘాటును పరిశీలించి దగ్గరుండి పనులను పురమాయించి ప్రత్యేక పరిశుద్ధ కార్మికులను పిలిపించి గడ్డి పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించారు. బ్రాహ్మణకుంట బతుకమ్మ ఘాటుపూర్వవైభవాన్ని సంతరించుకుంటుందని ఈ సందర్భంగా జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రత్యేక అధికారి ధరమ్ సింగ్, జవాన్ బాబర్, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## మండల యాదవ మహాసభ అద్యక్షులుగా ఐలయ్య యాదవ్

చొప్పదండి ప్రభాతవార్త:



యాదవ మహాసభ చొప్ప దండి మండల అద్యక్షులుగా ఆర్నకొండ గ్రామానికి చెందిన రాపెల్లి ఐలయ్య యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి పట్టణంలో జరిగిన మండల యాదవ మహాసభ ఎన్నికలకు జిల్లా యాదవ మహాసభ అద్యక్షులు నాగరపు సత్యనారాయణ యాదవ్, జిల్లా ఉపాధ్యాక్షులు వేంసాని రవీందర్ యాదవ్ ఎన్నికల అధికారులు హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో మండల యాదవ మహాసభ అద్యక్షులుగా రాపెల్లి ఐలయ్య యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షులుగా పంబాల రవితేజ, వేల్పుల మల్లయ్య యాదవ్, పానుగంటి ఆగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా దాడి సదయ్య యాదవ్, ట్రెజరర్‌గా సంకరి మోహన్, కార్యదర్శిగా ఆవుల రాజయ్య యాదవ్, తొట్ల గంగయ్య యాదవ్, సహాయ కార్యదర్శిగా తంగెళ్ల రాజయ్య యాదవ్, సభ్యులుగా యంసాని మల్లేశం యాదవ్, రేషవేణి మల్లేశం యాదవ్, తంగెళ్ల కొమురయ్య యాదవ్, మారం చంద్రయ్య యాదవ్, సందే వేణు, సతీష్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రాహుల్‌గాంధీ రోడ్‌షో అట్టర్ ఫ్లాప్

**ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల కొత్త బస్టాండ్ వద్ద రాహుల్‌గాంధీ నిర్వహించిన రోడ్‌షో అట్టర్ ఫ్లాఫ్‌గా నిలిచిందని,జనాలు రారని గ్రహించి ఇరుకైన ప్రాంతంలో ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు.గ్రామాల నుండి పట్టుమని పదిమంది కూడా రాలేదని,జగిత్యాల పట్టణం నుండి సైతం ప్రజలు హాజరవ్వ లేదన్నారు.రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి అభాసుపాలయ్యారని, మార్గమధ్యంలో నూకపల్లి వద్ద నిర్మించిన పేదోడి ఆత్మగౌరవ ప్రతీక అయిన రెండు పడకల గదులను చూసి ఉంటే బాగుండేదని అన్నారు.షుగర్ ఫ్యాక్టరీని 2004 నుండి 2014 వరకు అధికారంలో ఉండి ఎందుకు తెరిపించలేదో చెప్తే బాగుండేదని,పసుపు బోర్డుకు సైతం నాడే మద్దతు ధర ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

# సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ

చందుర్తి, ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ గెలిపిస్తాయని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. గడప గడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో జడ్పి చైర్మన్ పర్సన్ న్యాల కొండ అరుణ రాఘవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి లక్ష్మీనర్సింహ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మండల స్థాయి ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సిఎం కెసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని, కొత్తగా ప్రకటించిన మేనిఫెస్టోలో ఎన్నో పథకాలు ఉఆన్నయని, వాటన్నింటిని అమలు చేసి చూపిస్తామని అన్నారు. చందుర్తి మండలంలో 9 ఏళ్లలో రూ.258 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మండలంలో 9వేల 4వందల మందికి రైతు బంధు, 6974 మందికి ఆసరా పెన్షన్లు,



సుమారు వెయ్యి మందికి రైతు బీమా, 1938 మందికి కెసిఆర్ కిట్ ఇలా మొత్తం మండలంలో 20490 మంది వివిధ పథకాల్లో లబ్ధి పొందారని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల కొరకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలనీ, మళ్లీ కారు గుర్తు గెలిస్తేనే కార్యకర్తలకు గౌరవం ఉంటుందని, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి, సంక్షేమ ఫలాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్నానని, ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే వచ్చే మూడేళ్లలో చందుర్తి మండలంలో ఉన్న అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ 2001 కంటే ముందు తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉండేనో, ఇప్పుడు సిఎం కెసిఆర్ నాయకత్వంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవాలని, 2010లోనే చందుర్తి -మోతుకు రావు పేట రోడ్డు నిర్మాణం కోసం ఉద్యమం చేసిన పార్టీ బిఆర్ఎస్ అని, ఆ నాటి నుంచి ఈ నాటి వరకు ప్రజల కష్టాలో పాల్పంచుకుంటూ వస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, రాబోయే ఎన్నికల కొరక ప్రచారంలో భాగంగా ఒక్క కార్యకర్త 100 ఇండ్లకు వెళ్లి, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలకు వివరించి, వేములవాడ నియోజక వర్గంలో చల్మెడ లక్ష్మీనర్సింహ రావు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత చీఫ్ ఇంజనీర్ గోవింద రావు, ఎంపిపి బైరగోని లావణ్య రమేష్, పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, వైస్ఎంపిపి అబ్రహం, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, ఫ్యాక్స్ చైర్మన్లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, సీనియర్ నాయకులు మరాఠీ మల్లిక్, డప్పుల అశోక్, కో ఆప్షన్ సభ్యుడు కమలాకర్‌తోపాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా చందుర్తి మండల కేంద్రానికి చేరుకున్న చల్మెడకు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, పార్టీ శ్రేణులు భారీ స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్లు, టపాసుల మోతలు, ఒగ్గు డోలు కళాకారులతో స్వాగతం పలికారు.

# వేములవాడలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- **తీరొక్క రంగుల బతుకమ్మలతో ఆడపడుచులు**
- **కోలాటాలు, డీజెలతో మార్మోగిన వేములవాడ**
- **వేడుకల్లో జడ్పి చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడలో సద్దుల బతుకమ్మ సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంగిలి పూల బతుకమ్మలతో మొదలైన సందడి సద్దుల బతుకమ్మ వేడుకలతో ముగిశాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో వీధులు పూల వనంగా మారాయి. మహిళలు, యువతులు, చిన్నారులు నూతన వస్త్రాలను ధరించి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. అనంతరం మూలవాగులో నిమజ్జనం చేశారు. ప్రతి ఇల్లు పూల పరిమళంగా మారింది. పట్టణ కూడళ్లలో మధురంగా వినిపించిన పాటలకు అందరూ జత కలిసి నారీ శక్తి స్ఫూర్తిగా అడుగులు వేశారు. కులాలకు అతీతంగా జరుపుకున్న పండుగ ఆత్మీయతకు అద్దం పట్టాయి. వేములవాడ పట్టణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. 23 లక్షల రూపాయలతో మున్సిపల్ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వాడవాడలా కోలాటాల మధ్య మహిళలు బతుకమ్మ ఆడి పాడారు. యువతులు సెల్ఫీలకు ఉత్సాహం

చ ా ఎ ా ం ు .



వేములవాడలో మిగతా ప్రాంతాలకు భిన్నంగా ఏడో రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తంగేడు, గునుగు పూలు, బంతి పూలు పట్టు కుచ్చులు వివిధ రకాల ప్రకృతి పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడ పడుచులు ఆధ్యాత్మికతను చాటారు. బతుకమ్మలో గౌరమ్మను ఉంచి పాటలు పాడి ఆటలు ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటలో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, ఈ బంధం ఆప్యాయతలు భక్తి భయం, చరిత్ర, పురాణాలు మేళవించాయి. జడ్పి చైర్ పర్సన్ నాల కొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రాజన్న ఆలయ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఆది శ్రీనివాస్, విమలక్క తదితరులు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

**బతుకమ్మ తెప్ప వద్ద మిరుమిట్లు గొలిపిన విద్యుత్ కాంతులు...**

సద్దుల బతుకమ్మ వేడుకల కోసం మూలవాగు బతుకమ్మ తెప్ప వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు మిరుమిల్లు గొలిపాయి. బతుకమ్మ ఆడే ప్రాంతంలో హైమాస్ లైట్లతో లైటింగ్, సీరియల్ బల్బులు ఏర్పాటు చేశారు. బతుకమ్మ తెప్ప వద్దకు రావడానికి మున్సిపల్ ఆధ్వర్యంలో ద్వారం సుందరంగా తీర్చిదిద్ది ఆడపడుచులను ఆహ్వానించారు. ప్రత్యేక స్టేజీపై రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు, బతుకమ్మ నిమజ్జనం చేయడానికి వచ్చిన మహిళలకు స్వాగతం పలికారు.

**ప్రత్యేక పోలీస్ బందోబస్తు...**

వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బతుకమ్మ ఆడుకునే ప్రాంతానికి వాహనాలు రాకుండా బారీ కేడ్లు ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని కూడళ్లలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీ తిరిగారు.

# రాజాపేటలో 7వ రోజు కొనసాగిన ఆర్యవైశ్య మహిళల బతుకమ్మ పండుగ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాలు 7వ రోజైన శుక్రవారం ఆర్యవైశ్య మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. స్థానిక శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఒకచోట బతుకమ్మలను ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆనందంగా పండుగలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొలనులో బతుకమ్మలను నిమజ్జనం చేసి, ప్రసాద వితరణ చేశారు.



# వేములవాడ వార్త

## ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

చందుర్తి, ప్రభాతవార్త.





రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ మదన్ మోహన్ అన్నారు. కరీంనగర్ ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ జిల్లెల కళాశాల విద్యార్థులు రైతు వేదిక మూడపల్లిలో రైతు సదస్సు, వ్యవసాయప్రదర్శనతోపాటు యాసంగి పంటలపై ప్రణాళిక మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చా గోష్ఠి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఏరువాక కేంద్రం, కో ఆర్డినేటర్ డాక్టర్ కె.మదన్ మోహన్ రెడ్డి, మాట్లాడుతూ వ్యవసాయంలో వస్తున్న అధునాతన సాంకేతిక విధానాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అలాగే రైతు ఉత్పత్తిదారుల సంఘం యొక్క ప్రాముఖ్యత లాభాలను వివరిస్తూ దాని ఉపయోగాలను రైతులకు వివరించారు. అలాగే రాబోయే యాసంగిలో రైతులందరూ ఆరు తడి పంటలు సాగు చేపట్టాలనికోరారు. బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ రైతులందరూ మారుతున్న వాతావరణానికి అనుగుణంగా పంటల సరళిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అదేవిధంగా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసినట్లయితే రైతులకు లాభం ఉంటుందని తెలిపారు. వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డాక్టర్ మధూకర్ రావు, యాసంగిలో ఆరుతడి పంటల సాగు, ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. ఏరువాక కేంద్రం, శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రాజేంద్ర ప్రసాద్ పంటలో చీడపీడల గురించి తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భవ్యశ్రీ, డాక్టర్ సతీష్ మాట్లాడుతూ హైడ్రోపోనిక్స్ విధానంలో కూరగాయల సాగు గురించి వివరించారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులందరూ శాస్త్రవేత్తలు చెప్పిన సలహాలు, సూచనలు పాటించాలనిరైతులకు తెలిపారు. వ్యవసాయ ప్రదర్శనలో భాగంగా గ్రామీణ వ్యవసాయం కృషి అనుభవ కార్యక్రమం విద్యార్థులు, వ్యవసాయ ప్రదర్శనలు ఏర్పాటు చేసి వాటి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.ఉషారాణి, డాక్టర్ పి.మధుకర్ రావు, వ్యవసాయ కళాశాల, బాబు జగ్జీవన్ రాం వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ భవ్యశ్రీ, డాక్టర్ సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, దీపిక, సందీప్, యోగేష్, విజయ్, ఆర్ఎడబ్ల్యూఇపి విద్యార్థినులు, రైతులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపం వద్ద కుంకుమ పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు శుక్రవారం సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమ పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో యువసేన యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మిగతా గ్రామాల్లో కూడా దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బండపల్లి సర్పంచ్ న్యాత విజయ జార్జ్, నాయకులు తిప్పి రెడ్డి మనోహర్ రెడ్డి, మ్యాకల రాజు, తాళ్లపల్లి మహిపాల్, చింతలపల్లి సంతోష్ రెడ్డి, గంప పవన్, ముస్కు మల్లారెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలి

### కన్నాల దేవాలయంలో మ్యానిఫెస్టోకు పూజలు చేసిన బిఆరెఎస్ అభ్యర్థి

మంథని - ప్రభాతవార్త

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు అండగా ఉండే బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కన్నాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆయన మ్యానిఫెస్టోతో పాటు బిపాంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికి చేరేలా చూడాలన్నారు. వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధి స్తుందన్నారు. 9 సంవత్సరాల్లో కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివ రించాలన్నారు. కెసిఆర్ ఇచ్చే పెన్షన్‌తో వృద్ధులు వితంతులు గౌరవంగా జీవిస్తున్నారని ఆ యన అన్నారు. ఎన్నికలు వస్తే కా ంగ్రెస్ పార్టీ నాయకులు అబద్దాలతో డబ్బుల సంచులతో ప్రజలను మోసం చేయటానికి ప్ర య త్ని స్తారన్నారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పాటు తాను స్వంతగా ఒక మ్యానిఫెస్టోను తయారు చేశామని ప్రభుత్వ పథకాలతో పాటు తాను



స్వంతగా మరిన్ని సేవలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి కెసిఆర్ బీమా ధీమా రైతులకు పెట్టుబడి సాయం, గ్యాస్ రూ.400కు ఇలాంటి అనేక గొప్ప పథకాలను ప్రజలకు అం దిం చనుందన్నారు. మంథనిలో తన తల్లి పేరుతో ఏర్పాటు చేసి ట్రస్టు ద్వార అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని ఇవి భవిష్యత్తులో మరిన్ని చేపట్టుతామన్నారు. 40సంవత్సరాల నుండి ఈప్రాంతానికి ఏమి చేయని కాంగ్రెస్ నాయకులు మ్యానిఫెస్టోద్వార చేస్తామని చెప్పటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే గోస పడు తామన్నారు. కుల మ తాలకు అతీతంగా బిఆర్ఎస్ మ్యా నిఫెస్టో ఉందని దీనిని ఇఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసు కెళ్లాలన్నారు. ఈ కార్య క్రమ ంలో మంథని మున్సిపల్ చైర్ మన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏగోలపు శంకర్‌గౌడ్, ఎఎంసిచైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## బేడ బుడగ జంగాల హక్కులకై పోరాడుదాం

### -బాణాల రాజారాం

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని నవాబుపేట గ్రామ పంచాయతీ పరిదిలో ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాటసమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం ఆదేశాల మేరకు బేడ బుడగ జంగం కాలని కుల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసుకన్నారు. ఉపకులాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను,ఇబ్బందులను వివరిస్తూ సమస్యల పరిష్కారం కోసం,హక్కుల కోసం పోరాటాల ద్వారనే సాధించుకుంటామని తెలిజేయడానికే సమావేశం నిర్వహించుకున్నట్లు బేడ బుడగ జంగాల నాయకులు తెలిపారు.రాబోయే తరాలకు మనమంతా పోరాటాల ద్వార సాధించిన హక్కులే వారికి జీవనోపాధిగా ఉంటాయని కాబట్టి ఐక్య ఉద్యమాలతో మనం రాజ్యాంగ పరంగా వచ్చే హక్కులను సాధించుకోవచ్చని తెలియజేసారు.అనంతరం బేడ బుడగ జంగాల నూతన కమిటి నియమించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాటసమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బాణాల రాజారాం దక్కలి,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గడ్డం మారుతి,నియోజకవర్గ అధ్యక్షులు తూర్పాటి సారయ్య,ఉపాధ్యాలు చట్ల సారయ్య,ప్రధాన కార్యదర్శిగా పత్తి దామోదర్,కార్యవర్గ సభ్యులుగా ఐలయ్య,కుమారస్వామి మరియు రామగిరి మండల కమిటీ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం

### మంథనిలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించండి

### - ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్

ముత్తారం, ప్రభాతవార్త.

బిఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మూడవ సారి బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు రావాలని, మంథనిలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ముత్తారం మండలం సీతంపేట, ఖమ్మంపల్లి గ్రామాల్లో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, వచ్చే ఎన్నికల్లో గెలిస్తే చేపట్టే పనులను ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, మంథనిలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే జడ్పీ



చైర్మన్ పుట్ట మధూకర్‌తోనే సాధ్యమని, రాష్ట్రంలో సిఎం కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా గెలిపించాలని, మంథనిలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ పట్టం కట్టాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పులిపాక నగేష్, ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య గౌడ్, ఖమ్మంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దినేష్ తదితరులున్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి సర్పంచ్ జగన్ శుక్రవారం మండల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. తన తండ్రి అయినటువంటి దుర్గం పోచమల్లు స్మారకార్థం క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ దుర్గం జగన్ పేర్కొన్నారు. బసంతనగర్ ఎయిర్ పోర్టు ప్రాంతంలో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఉత్తమ ప్రతిభను కనబరిచిన జట్లకు బహుమతులుంటాయని ఆయన తెలిపారు.

# బిఆర్ఎస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కరీంనగర్ పట్టణంలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణా రావు ఆధ్వర్యంలో ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో శుక్రవారం చేరారు. జూలపల్లి మండలం నుంచి దాశికట్ట సింగల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, డైరెక్టర్ మాదారపు శ్రీనివాస రావు, సింగల్ విండో డైరెక్టర్ కాల్వల అంజయ్య, వెంకట్రావ్‌పల్లి మాజీ సర్పంచ్ దుగ్యాల శ్యాంసుందర్ రావు, వార్డు సభ్యులు దుగ్యాల మనోహర్ రావు, బషీనేని రాజేశ్వర్ రావు, కిమలాటపల్లి మాజీ సర్పంచ్ కొత్త శ్రీనివాస్, వడ్కాపూర్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మహాకలి మొండయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్, సీనియర్ బిఆర్ఎస్ నేత చిన్నమనేని విద్యా సాగర్ రావు, కాచాపూర్ గ్రామ వార్డు సభ్యులు పూరేళ్ల అంజయ్య, జూలపల్లి బిజెపి మండల నాయకురాలు పడాల నర్సింగం, పెద్దపల్లిట మండలం పెద్దబొంకూర్ మాజీ



సర్పంచ్, పెద్దపల్లి మార్కెట్ డైరెక్టర్ మొగుసలా సరోత్తం రెడ్డి, ఓదెల మండలం హరిపురం మాజీ సర్పంచ్ మేరివేణి రామస్వామి, జీలకుంట మాజీ సర్పంచ్ దండు రమ రవి పార్టీలో చేరగా, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణా రావు గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గోపగోని సారయ్య గౌడ్, ఊట్ల వర ప్రసాద్, సమా రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గంట రమేష్, గండుసంజీవ్, కలబోయిన మహేందర్, దుగ్యాల సంతోష్ రావు, గోదాల శ్రీనివాస్ రెడ్డి, అన్నెడి భాస్కర్ రెడ్డి, పెద్ది కుమార్ తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2004-05 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది. పూర్వ విద్యార్థుల పాఠశాలకు చేరుకొని, అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు. ఎవరెవరూ ఏఏ రంగాల్లో స్థిరపడ్డారనేది వేదికపై నుంచి తెలియజేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవ రెడ్డి, లక్ష్మీనారాయణ, రమణ, తిరుపతి, పూర్వ విద్యార్థులు ఎ.దేవేందర్ రెడ్డి, తిత్తుల శ్రీనివాస్, డి.కమలాకర్, డి.రమేష్, ఎస్.రాజకుమార్, జి.ఓంకార్, టి.సతీష్, టి.చందు, అనిత, దేవేంద్ర, వసంత, లావణ్య, పుష్పలత, ధనలక్ష్మి, నవ్య, జ్యోతి తదితరులున్నారు.



## ఖమ్మంపల్లి దుర్గామాత మండపంలో హోమం

### - అన్నదాన కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో లీడర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపంలో శుక్రవారం హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# రాహూల్‌గాంధీ పర్యటనతో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహం

### ఎన్నికల వేళ కలసివచ్చిన రాహూల్ బస్సుయాత్ర

మంథని - ప్రభాతవార్త

మరో నెలరోజుల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ అధినేత రాహూల గాంధీ బస్సు యాత్ర ద్వార పర్య టించటంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూత నోత్సాహం వెల్లివిరిసింది. గురువారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం, మల హార్ మండలం, మంథని మండలం, రామగిరి మండలం, కమాన్‌పూర్ మండలాల్లో రాహూల్‌గాంధీ పర్యటించి ప్రజలతో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించటంతో ఈ ప్రాంతంలోని కాంగ్రెస్‌నాయకుల్లో జోష్ ఏర్పడింది. రాహూల్‌గాంధీ పర్యటనతో గత కొంతకాలంగా మౌనంగా ఉంటున్న అనేక మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండాలను పట్టుకుని రాహూల్‌గాంధీ సమావేశాలకు తరలిరావటం పట్ల కాంగ్రెస్ పార్టీ మరింత బలపడింది. కాటారం మండల కేంద్రంలో రాహూల్ గాంధీ నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఊహించిన దానికన్న రెండింతలు ప్రజలు



పాల్గొనటంతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌లో సంతోషం నింపింది. అదేవిధంగా మంథని లో నిర్వహించిన సమావేశంలో సైతం భారీ సంఖ్యలో గ్రామస్థాయి నుండి ప్రజలు కార్యకర్తలు మహిళలు తరలిరావటం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సంతృప్తి వ్యక్తం చేసింది. అదేవిధంగా రామగిరి మండలంలో సైతం ఊహించిన దానికన్న ఎక్కువగా ప్రజలు పాల్గొన్నారు. వీటితో పాటు కాటారం మండలం బస్వాపూర్ నుండి కమాన్‌పూర్ మండలం సబితం వరకు రాహూల్‌గాంధీకి జన నీరాజనాలు పట్టడటంతో కాంగ్రెస్ కార్యకర్తలకు నూతన ఉత్సాహం నింపింది. రాహూల్‌గాంధీ పర్యటనతో ఒక్కసారిగా మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కతాటిపైకి రావటంతో పాటు ఇదే స్పూర్తితో కాం గ్రెస్ నాయకులు పోలింగ్ వరకు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రచారాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని క్యాడర్‌కు పార్టీ నాయకత్వం సూచించింది. ఏది ఏమైన రాహూల్‌గాంధీ పర్యటనతో కాంగ్రెస్ నాయకుల్లో గెలుపుపైన మరింత నమ్మకం కుదిరినట్లయిందని వారు భావిస్తున్నారు.

# దళితుల పట్ల ఆర్టీసి అధికారుల దౌర్జన్యం సరికాదు

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గణేష్

మంథని రూరల్ - ప్రభాతవార్త

దళితుల పట్ల ఆర్టీసీ అధికారులు దౌర్జన్యం చేసి వారి భూముల్లో హద్దులు పెట్టడం సరికాదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ అన్నారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ డిపో వద్ద దళితులు చేస్తున్న శాంతియుత న్యాయ పోరాటానికి ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆమట్లాడుతూ ఎన్నో ఎండ్లుగా దళితులు భూములు కొనుక్కొని ఇండ్లు నిర్మించుకుని నివసిస్తున్నారని కాగా ఆర్టీసీ అధికారులు ఈ స్థలం ఆర్టీసీది అని దళితులను బెదిరిస్తూ దళితుల ఇండ్లముందు ప్రహారిగోడ ఏర్పాటు చేయటానికి అధికారులు ప్రయత్నించటం సరికాదన్నారు. గతంలో గ్రామపంచాయితీ అధికారులు ఇచ్చిన అనుమతుల ప్రకారమే ఇక్కడ దళితులు ఇండ్లు నిర్మించుకున్నారని



ఇక్కడ అర్టీసీ అధికారులు ఇండ్ల చుట్టు గోడ నిర్మిస్తే దళితులు ఇండ్లనుండి బయటకు ఏవిధంగా వస్తారని ఆయన అన్నారు. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు పునరాలోచన చేసిప్రహారి గోడ నిర్మాణాన్ని విరమించుకొని దళితులకు న్యాయం చేయాలని కోరారు.

# కాంగ్రెస్‌పార్టీ బిసిలపైన కపటప్రేమ చూపుతుంది

### - రాహూల్‌గాంధీ ప్రసంగానికి స్పందన కరువు -

### బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీకి బిసిల పైన కపట ప్రేమ చూపుతుందని వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలేరని జడ్పీచైర్మన్ బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నేడు బిసి జపం చేస్తుందని బిసిలకు కాంగ్రెస్ పార్టీలో గౌరవం లేకుండా పోయిందన్నారు. పోన్నాల లక్ష్మయ్యను ఏవిదంగా దూరం చేసిందో తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు బిసి గణన చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలను ఎదగనీయకుండా చూస్తుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో బిసి గణన చేయాలని తీర్మాణం చేసి కేంద్రానికి పంపించిన విషయాని ్న ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీబిసిలు 80శాతం ఉన్నారని కెసిఆర్ ప్రకటించారని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిసిలను అబివృద్ధి చేయకుండా అడు ్డకుంటున్నారని ఆయన అన్నారు. బిసిల గురించి రాహూల్‌గాంధీ మాట్లాడటం ఎన్నికల కుయుక్తి అన్నారు. రాహూల్‌గాంధీకి మహానీయులకు గౌరవం ఇచ్చే అలవాటు లేదన్నారు. మంథనికి నాలుగు పర్యాయాలు



ఎమ్మెల్యేగా ఉన్న పివి నరసింహారావు గురించి రాహూల్‌గాంధీ మాట్లాడకపోవటం విచారకరమన్నారు. నేడు దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లటానికి కారణం పివినరసింహారావు ఆనాడు చేసిన సంస్కరణలే అన్నారు. కర్నాటక నుండి అక్రమంగా తీసుకవచ్చిన డబ్బులతో కాంగ్రెస్ పార్టీ ఇక్కడ పంచుతుందన్నారు. బిసి ఎస్సీలను వాడుకుని అక్రమంగా ఎన్నికల్లో గెలువాలని చూస్తున్నారని అయన అన్నారు. బిసిలపైన చూపుతున్న కపట ప్రేమను అందరు గమణించాలన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, ఆకుల కిరణ్, సెగ్గెం రాజేష్, జంజర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో చత్రపతియువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి వేడుకల కార్యక్రమంల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రంగు సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అందరు సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని ఆయన అన్నారు. ఆయన వెంట పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ తిరుపతి తదితరులు ఉన్నారు.



# మంథని వార్త

## పేదవర్గాలకు మేలు చేసేలా బిఆర్ఎస్ మ్యానిఫెస్టో

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రతిపేదవానికి మేలు చేసేలా బిఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందని బిఆర్ఎస్ కమాన్‌పూర్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదివరహారస్వామి దేవాలయంలో ఆయన మ్యానిఫెస్టోతో ప్రత్యేక పూజలునిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను పూర్తిగా అమలు చేసిందన్నారు. ప్రజాసంక్షేమం కోసం తయారుచేసిన మ్యానిఫెస్టోను ప్రజలు ఆదరిస్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కెసిఆర్ మంథనిలో ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ విజయం సాధిస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి,వైస్ ఎంపిపి ఉప ్పరి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ నీలం సరిత, దేవాలయం చైర్మన్ ఇనగంటి ప్రేమలత, ఎంపిటిసి కోలేటి చంద్రశేఖర్,నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, గడప కృష్ణమూర్తి, శంకర్‌గౌడ్, పొన్నం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు


మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం రచ్చపల్లి గ్రామ శివారలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రచ్చపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి శ్రీనివాస్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మం థని నుండి రచ్చపల్లి గ్రామానికి ద్విచక్రవాహనంపై వెలుతుండగా ట్రాక్టర్ హైడ్రాకు ఢీకొని తీ వ్రంగా గాయ పడ్డా డు. గాయపడ్డ శ్రీనివాస్‌ను మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## దుర్గాదేవి మండపంలో సామూహిక చండీయాగం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆరవరోజు పురస్కరించుకోని సరస్వతి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండవేణ ఓదెలు యాదవ్ దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనావాస్ గౌడ్ దంపతులు, మట్ట కనకేష్ దంపతులు మరియు భవాని మాల దరించిన భక్తులు సామూహికంగా కలిసి పురోహితులు సముద్రాల శ్రీనివాస చార్యులు గారిచే మహా చండీయాగం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం మహా అన్నదాన ప్రసాధ వితరణ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఆలయకమిటీ సభ్యులు గద్దల శంకర్, కొండవేణ ప్రభాకర్, వేగోళపు కాంత్, అనిల్, తేజ, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొబైల్ టిఫిన్ సెంటర్‌లో దోస వేసిన రాహుల్





**మల్యాల, ప్రభాత వార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం కరీంనగర్ నుండి జగిత్యాల బయలుదేరిన సందర్భంగా మార్గమధ్యంలోని మల్యాల మండలం రాజారం దర్గా సమీపంలోని ఓ మొబైల్ టిఫిన్ సెంటర్ వద్ద ఆగి అందర్ని ఆశ్చర్యపరిచారు. రాహుల్ గాంధీ పర్యటనలో కొండగట్టు అంజన్న దర్శనం షెడ్యూల్ ఉన్నప్పటికి అప్పటికప్పుడు రద్దు కావడం ఆ తదుపరి కొండగట్టు మల్యాల స్టేజీల వద్ద కార్యకర్తలు వేచి ఉండగా కొందరు అభిమానులు రాహుల్ కి మల్యాల సమీపం రాగానే టిఫిన్ సెంటర్ వద్ద కాసేపు ఆగుదామని చెప్పడంతో ఒక్కసారిగా కాన్వాయ్ టిఫిన్ సెంటర్ వద్ద ఆగింది. మొబైల్ వాహనంలో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న పోతారంకు చెందిన వావిలాల శివ వద్దకు వచ్చి రాహుల్ దోస వేయడమే కాకుండా వాటిని అందరికి పంచిపెట్టారు. అంతేకాకుండా తాను వేసిన దోశతో అక్కడే తన బాబుతో ఉన్న మహిళతో ఎలా ఉన్నారని వారితో ముచ్చటించారు. రాహుల్ ఒక్కసారిగా టిఫిన్ సెంటర్ వద్ద ఆపి తానే దోసలు వేసి అందరితో సామాన్యుల్లా మాట్లాడడంతో నాయకులతో పాటు పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.

# పకడ్బందీగా మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల జిల్లా అధికారి ముజమ్మిల్ ఖాన్**

**- ఆన్‌లైన్ ద్వారా మొదటి దశ ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ నిర్వహించిన కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో వినియోగించే ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. ఈవిఎం యంత్రాల మొదటి దశలో నియోజక వర్గాల వారీగా కేటాయించడం జరుగుతుందని, రెండవ దశ ర్యాండమైజేషన్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ కేంద్రాల వారీగా ఈవిఎం యంత్రాల కేటాయింపు కోసం చేస్తారని తెలిపారు. పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాలకు, భూపాలపల్లి జిల్లాలో ఉన్న మంథని నియోజక వర్గానికి సంబంధించి ఐదు మండలాలకు సైతం ఈవిఎం యంత్రాల కేటాయింపు జిల్లా కలెక్టర్ నుంచి జరుగుతుందని, ధర్మారం మండలానికి సంబంధించి ఈవిఎం యంత్రాలను జగిత్యాల కలెక్టర్ కేటాయిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈవిఎం యంత్రాలపై అనవసరపు వదంతులు, అపోహలు ప్రచారం అవుతున్ననేపథ్యంలో మరింత పారదర్శకత తీసుకొని వచ్చేందుకు ర్యాండమైజేషన్ ప్రక్రియ ఎన్నికల కమిషన్ ప్రారంభించిందని, ఏ ఈవిఎం యంత్రం పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్‌లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో ఈవిఎం యంత్రాన్ని ఇతరులు కంట్రోల్ చేయడం కుదరదని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మధు మోహన్, వి.హనుమా నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, తదితరులున్నారు.

## వాహనాల తనిఖీల్లో రూ.15,67,380/- నగదు

**- 254.87 లీటర్స్ లిక్కర్ సీజ్ - జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు.గడిచిన 24 గంటల్లో జిల్లా పరిధిలో వాహనాల తనిఖీల్లో మొత్తం రూ.15,67,380/- నగదు, 254.87 లీటర్స్ విలువగల లిక్కర్ సుమారుగా అంచనా విలువ రూ. 1,08,654/-,ఇతర వస్తువులు 1078 సారీలు 200,వైట్ షర్ట్స్ 132,హ్యాండ్ బ్యాగ్స్ 40,హాట్ బాక్స్ 270 సుమారుగా అంచనా విలువ రూ.7,57,670/- పట్టుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అన్నారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లాపరిధిలో ఎవరైనా ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒకవేళ తీసుకెళ్తే రసీదు,తగిన పత్రాలు వాటి వివరాలు ఉండాలని అన్నారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు,మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన,ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## ఈవీఎం మొదటి స్థాయి ర్యాండమైజేషన్ ప్రారంభం

**- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో 1338 పోలింగ్ కేంద్రాల కొరకు మొదటి దశ ర్యాండమైజేషన్‌ను చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలలో జరగనున్న ఎన్నికలకు 2674 బ్యాలెట్ యూనిట్లు, 2089 కంట్రోల్ యూనిట్లు, 2054 వివి పాట్‌లను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గాల వారిగా కరీంనగర్ 390, చొప్పదండి 327, మానకొండూర్ 316, హుజురాబాద్ 305 పోలింగ్ కేంద్రాలకు ఈవిఎం, సియు, వివి పాట్‌లను అందించడానికి జిల్లా ఎన్నికల అధికారి ద్వారా వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్‌లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్‌ను నిర్వహించడం జరిగిందని, దీని ఆధారంగా శనివారం ఉదయం అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో జిల్లా కేంద్రంలో ఈవిఎం గోడౌన్ తెరిచి అక్కడి నుండి ఈవిఎం, సియు, వివి పాట్‌లను హుజురాబాద్ నియోజకవర్గంలోని జూనియర్ కళాశాల, చొప్పదండి, కరీంనగర్‌లకు చెందినవి ఉజ్వల పార్క్ వద్ద గల పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసుకున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తరలించి బద్రపరచడం జరుగుతుందని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పటిష్టమైన భద్రతను, సిసిటివి కెమెరాలు మొదలకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, 2వ ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ఎన్నికల ఖర్చు, రిజిష్టర్ల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూసుకోవాలని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సుబ్బరాయుడు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, ఇంచార్జ్ డిఆర్ఓ పవన్‌కుమార్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గాలి అనీల్‌కుమార్, బీజేపీ పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సిపిఐ(ఎం) వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మోహన్, ఎంఐఎం బర్కత్ అలీ, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి శ్రీనివాస్, టీడీపీ పార్టీ ప్రతినిధి అగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలి

**- పెద్దపల్లి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నుంచి గోదావరిఖని చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, మానవ హారంగా ఏర్పడ్డారు. అనంతరం నిర్వహించిన సభలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని అన్నారు. పద్దెనిమిది సంవత్సరాల వయస్సు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. నీతిగా, నిజాయితీగా ఓటు వేయడంతోపాటు ఇతరులు కూడా వినియోగించుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ఏ ప్రలోభాలాకు లొంగకుండా ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకుంటామని హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నగర పాలకసంస్థ కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, స్వీప్ నోడల్ ఆఫీసర్ రవూఫ్ ఖాన్, డిఆర్‌డిఓ శ్రీధర్, డిప్యూటీ కమీషనర్ త్రయంబకేశ్వర్ రావు, ఎస్ఇ చిన్నారావు, సూపరింటెండెంట్ మనోహర్, మెప్మా పిడి అర్బన్ రజనీ, ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప, తహశీల్దార్‌లు, అంగన్‌వాడీ, మెప్మా సిఒలు, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వేచ్ఛా, శాంతియుత, ప్రశాంతమైన వాతావరణంలో ప్రలోభ రహిత ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యలు

**- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్వేచ్ఛా, శాంతియుత , ప్రశాంతమైన వాతావరణంలో ప్రలోభ రహిత ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ తెలిపారు. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్‌లోని పోలీసు అధికారులందరు రెవెన్యూ, ఎక్సైజ్, అటవీ, వాణిజ్య పన్నులు, రవాణా శాఖలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ ద్వారా కమీషనరేట్ పరిధిలో ఓటర్లకు ప్రలోభాలకు గురి చేసే ఎలాంటి వస్తువులను సరఫరా చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల దృష్ట్యా ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ గురించి సిపి రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి 09.10.2023 నుంచి ఇప్పటి వరకు 3,17,23,770.75 కోట్ల విలువైన బంగారం, వెండి, నగదు, మద్యం, బెల్లం, పటిక, గంజాయినీ రామగుండం కమీషనరేట్ పరిధిలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో 2,68,01,826 రూపాయల నగదు, 28,95,071 విలువ గల 78 గ్రాముల బంగారం, 42.081కిలోల వెండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా 1,41,050 విలువ చేసే 5.639 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు, మద్యం 3078.845 లీటర్లు, పటిక 295 కిలోలు, బెల్లం 1160 కిలోలు స్వాధీనం చేసుకున్నట్లు, వీటి విలువ 15,38,823.75 రూపాయలని, 14 స్పీకర్లు, 02 యాంప్లి ఫయర్లు, 6 టేకు దుంగలు, 760 చీరలు స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ 28,95,071 రూపాలయని తెలిపారు. 438 కేసుల్లో 1393 మందిని వివిధ సెక్షన్ల కింద బైండోవర్ చేసినట్లు తెలిపారు. 56 ఎన్‌బిడబ్ల్యూలు అమలు చేశామని, కమీషనరేట్ పరిధిలో 35 మంది ఆయుధాల లైసెన్స్ కలిగిన వ్యక్తులున్నారని, వీరిలో 30 మంది ఆయా పోలీస్ స్టేషన్లలో ఆయుధాలను డిపాజిట్ చేశారని, ఇందులో బ్యాంక్ సెక్యూరిటీ సిబ్బందికా మాత్రమే మినహాయింపు ఉందని తెలిపారు. ఎల్‌డబ్ల్యూఇ ప్రభావిత ప్రాంతాలు, క్లిష్టమైన పోలింగ్ లోకేషన్‌లో ఉన్న ప్రాంతాల్లోని ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన చర్యలు పేర్కొన్నారు. అదేవిధంగా మోడల్ ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో సామాన్య ప్రజలు నగదు, బంగారం, వెండి, విలువైన వస్తువులను తీసుకెళ్తుంటే సరైన ఆధారాలు తమ వెంట తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో కొన్ని వస్తువులను ఉచితంగా పంపిణీ చేయకుండా అనుమానాస్పదంగా తరలించడం, నిల్వ ఉంచడంపై గట్టి నిఘా ఉంచామని కూడా సిపి తెలిపారు.